



# ప్రజాజ్యోతి

## వరంగల్

ములుగు,మహబూబాబాద్, జనగామ, జయశంకర్ భూపాలపల్లి, వరంగల్, హన్మకొండ

శుక్రవారం 31-10-2025 పేజీలు : 10


వరంగల్ : మొంథా తుఫాన్ ఆరుగాలం కష్టపడి పంటలను నీళ్లపాలు చేసింది. అకాల వర్షాలతోనే కలవర పడుతున్న అన్నదాతలను గురువారం తెల్లవారుజాము వరకు కురిసిన వర్షాలతో వరి, పత్తి పంటల నష్టం కుంగతీసింది. జిల్లావ్యాప్తంగా గురువారం ఉదయం వరకు సగటు వర్షపాతం 102.3 మిల్లీమీటర్ల నమోదైంది. తుఫాన్ ప్రభావం గురువారం కూడా వర్షం ఉంటుందని భావించి జిల్లాలోని పాఠశాలలు, అంగన్‌వాడీ కేంద్రాలు వివిధ విద్యాసంస్థలకు కలెక్టర్ ముందస్తుగా సెలవు ప్రకటించారు. అధికార యంత్రాంగాన్ని అప్రమత్తం చేయడంతో పాటు కలెక్టరేట్‌లో కంట్రోల్‌రూమ్ ఏర్పాటు చేశారు. తుఫాన్ ప్రభావంతో జిల్లాలో ధాన్యం నీళ్ల పాలైనది. పత్తి తడిసి ముద్దయింది. కొనుగోలు కేంద్రాల వద్ద రైతులు ఆరబోసుకున్న ధాన్యం తడిసిపోయింది. వర్షానికి తడవకుండా టార్పాలిన్లు, కవర్లు కప్పుకున్న కుప్పల్లోకి నీళ్లు చేరి ధాన్యం కొట్టుకుపోయింది. జిల్లాలో 1.84 లక్షల ఎకరాల్లో వరి పంటసాగు కాగా 4.84 లక్షల మెట్రిక్ టన్నుల ధాన్యం దిగుబడి వస్తుందని వ్యవసాయ అధికారులు అంచనా వేసింది. ఇందులో 2.70లక్షల మెట్రిక్ టన్నుల ధాన్యం పౌరసరఫరాల శాఖ కొనుగోలు లక్ష్యంగా పెట్టుకొంది. ఇందుకోసం జిల్లాలో ఇప్పటివరకు 234 కొనుగోలు కేంద్రాలు ప్రారంభించి 96 కేంద్రాల ద్వారా 10237 మెట్రిక్ టన్నుల ధాన్యం కొనుగోలు చేశారు. వర్షాల వల్ల ధాన్యం తగ్గడం, తేమ రాకపోవడంతో ధాన్యం తూకం వేగంగా జరగడం లేదు. మరోవైపు పొలాలు తడిగా మారడంతో హార్వెస్టర్లు నడవని పరిస్థితుల్లో కోతలు ముందుకు సాగక రైతులు ఇబ్బందులు పడుతున్నారు.




# పంటలన్నీ నీళ్లపాలు..




లోపలి పేజీల్లో


లబోదిబోమంటున్న రైతన్నలు... ప్రభుత్వమే ఆదుకోవాలని డిమాండ్

కొనుగోళ్లు వేగవంతం చేయాలని రాజకీయ నాయకుల డిమాండ్, పంట నష్ట పరిహారం అందించాలి

### క్షేత్ర స్థాయిలో అందు బాటులో ఉంటూ

# ప్రజలను ఆదుకోవాలి

సీఎం రేవంత్ రెడ్డి

- తుఫాన్ ప్రభావిత ప్రాంతాల్లో ప్రభుత్వ అధికారుల సెలవులు రద్దు
- తుఫాన్ నష్టంపై సమగ్ర నివేదిక సిద్ధం చేయాలి
- మంత్రులు, అధికారులు క్షేత్రస్థాయిలో పర్యటించాలి
- ప్రాణ నష్టం సంభవించకుండా చర్యలు
- 24x7 అత్యవసర సిబ్బంది అందుబాటులో ఉండాలి
- మొంథా తుఫాన్ సహాయక చర్యలపై జిల్లా కలెక్టర్ లతో వీడియో కాన్ఫరెన్స్ ద్వారా సమీక్షించిన సీఎం


5 లో..




వరంగల్ జిల్లా కలెక్టరేట్ అక్టోబర్ 30 (ప్రజా జ్యోతి): మొంథా తుఫాన్ నేపథ్యంలో మంత్రులు, అధికారులు ప్రభావిత ప్రాంతాలలో క్షేత్ర స్థాయిలో అందుబాటులో ఉంటూ ప్రజలను ఆదుకోవాలని సీఎం రేవంత్ రెడ్డి అన్నారు. మొంథా తుఫాన్ సహాయక చర్యలపై సీఎం రేవంత్ రెడ్డి, డిప్యూటీ సీఎం భట్టి విక్రమార్క మల్లు, మంత్రులు పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి, తుమ్మల నాగేశ్వర రావు, ఉత్తంకుమార్ రెడ్డి, సీతక్క, కోమటిరెడ్డి వెంకటరెడ్డి, పొన్నం ప్రభాకర్, జిల్లా కలెక్టర్ లతో వీడియో కాన్ఫరెన్స్ ద్వారా సమీక్షించారు.

## లోతట్టు ప్రాంతాలను పరిశీలించిన ఎంపీడీవో శంకర్ నాయక్

**పర్వతగిరి, అక్టోబర్ 30 (ప్రజాజ్యోతి):**పర్వతగిరి మండలంలో కురిసిన భారీ వర్షం కారణం గా వర్ష ప్రభావిత ప్రాంతం లను ఎంపిడిఓ మాలోతు శంకర్ నాయక్ సందర్శించారు. ఈ సందర్భంగా స్థానిక పంచాయతి సిబ్బంది కి తగిన జాగ్రత్తలు జరిగిన నష్టానికి తీసుకోవలసిన జాగ్రత్తల గురించి సూచించారు. పర్వతగిరి, కల్లెడ, బూర్గుమాళ్ళ గ్రామాలలో చెరువులు, లోతట్టు ప్రాంతాలు కల్లెడ గ్రామంలో ఎస్ సి కాలనీ పరిశీలించారు. ఈ కార్యక్రమంలో పంచాయతి కార్యదర్శి రఘు, మాధవుడు, గ్రామ పంచాయతీ సిబ్బంది, గ్రామస్తులు తదితరులు పాల్గొన్నారు.



## పంట నష్టపోయిన రైతులను ప్రభుత్వం ఆదుకోవాలి

**రాయపర్తి మండలం బి ఆర్ ఎస్ పార్టీ నాయకులు**

**పంట నష్ట పరిహారం చెల్లించాలి అని కోరుతూ తాసిల్దార్ కు వినతి పత్రం అందజేత**

**రాయపర్తి అక్టోబర్ 30 ప్రజా జ్యోతి:**వరంగల్ జిల్లా రాయపర్తి మండల కేంద్రంలోని తహసీల్దార్ కార్యాలయంలో గురువారంబీఆర్ఎస్ మండల పార్టీ రైతులకు పంట నష్ట పరిహారం అందించాలని కోరుతూ బి ఆర్ ఎస్ పార్టీ ఆధ్వర్యంలో తహసీల్దార్ కు వినతి పత్రం అందించారు.మొంథా తుపాన్ వలన రాయపర్తి మండలంలోని వరి, పత్తి పంట నష్టం రోడ్లు, చెరువులు, నివాసగృహాలకు జరిగిన నష్టం గురించిబుధవారం రోజున మొంథా తుపాను తీవ్రత వలన వరిపంట, పత్తి పంటకు పూర్తిగా నష్టం జరిగింది, మొక్కజొన్న, ఇతరపంటలు స్వల్పంగా నష్పపోయినారు.అలాగే ధాన్యం నిల్వలు అమ్మకానికి ఉన్న తడిసినవి, అలాగే రోడ్లు స్వల్పంగా, దెబ్బతిన్నయి, కాజువేలు రోడ్లు డామ్లు నీల్ల సాంద్రత పెరిగి రాకపోకలకు ఇబ్బందిగా మారినాయి అనీ కావునా దయచేసి సమగ్రంగా పరిశీలించి నష్టం పరిహారం ను ప్రభుత్వం దృష్టికి తీసుకపోయి రైతులకు నష్ట పరిహారం ఇప్పించి న్యాయం చేయగలరనివినతి పత్రం అందించారు.అనంతరం రాయపర్తి శివారులో వరి పంట పొలాలను పరిశీలించినఈ కార్యక్రమంలో రాయపర్తి మండల మాజీ ఎంపీపీ జినుగు అనిమి రెడ్డి, మాజీ జడ్పీటీసీ రంగు కుమార్ గౌడ్,మండల పార్టీ నాయకులు ఎలమంచ శ్రీనివాస్ రెడ్డి, లేతకుల రంగా రెడ్డి, గారే నర్సయ్య, గాదె రవీందర్ రెడ్డి, గుగులోత్ చందు నాయక్, ఆశ్రఫ్ పాషా, ఎల్లస్వామి, చందు రామ్, ఉబ్బని సింహాద్రి, ఐత రాజు, నవీన్, గుడి రాజు రెడ్డి, గుండె రాకేష్ తదితరులు పాల్గొన్నారు.



## పరమ పవిత్రం కార్తీక మాసం

**అడిషనల్ కలెక్టర్ విజయలక్ష్మి**

**కోటగుళ్ళ లో స్వామివారికి కార్తీక మాస ప్రత్యేక పూజలు**

**గణపురం ప్రజాజ్యోతి అక్టోబర్ 29:**కార్తీక మాసం ఎంతో పరమ పవిత్రమని భూపాలపల్లి అడిషనల్ కలెక్టర్ విజయలక్ష్మి అన్నారు. కార్తీకమాస ఉత్సవాల్లో భాగంగా గురువారం ఆమె స్వామివారికి ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఈ సందర్భంగా ఆలయ అర్చకులు జూలపల్లి నాగరాజు వారిని సాదరంగా ఆహ్వానించి పూజా కార్యక్రమాలు నిర్వహించారు. పూజా కార్యక్రమాల అనంతరం అడిషనల్ కలెక్టర్ ఆలయ ప్రాంగణంలోని నందీశ్వరుని వద్ద కార్తీక దీపాలను వెలిగించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ గత సంవత్సరం కూడా కోట గుళ్ళలో కార్తీక పూజలు నిర్వహించామని ఈ సంవత్సరం కూడా స్వామివారిని దర్శించుకున్నామన్నారు. కార్తీకమాసం పూజలు నిర్వహించడం ఎంతో ఆనందంగా ఉందని ఈ సందర్భంగా ఆమె అన్నారు. పూజా కార్యక్రమాల అనంతరం అర్చకులు నాగరాజు ఆశీర్వచనాలు తీర్థప్రసాదాలను అందజేశారు. ఆమె వెంట ఎంపీఓ శ్రీనివాస్ తదితర పంచాయతీ సిబ్బంది ఉన్నారు.



# వరద ప్రవాహం లో గల్లంతు ఐన యువతి

**గాలింపు చర్యలు చెపట్టిన మరియు పోలీసు సిబ్బంది**



**ప్రజా జ్యోతి జఫర్ గడ్అక్టోబర్ 30:** స్టేషన్ ఘనపూర్ మరియు జఫర్ గడ్ మధ్యలో కోనాయిచలం శివారులో బోల్లమత్తడి చెరువులో నిన్న కురిసినటువంటి భారీ వర్షం వల్ల వచ్చిన వరద ప్రవాహంలో కొట్టుకుపోయిన జంట, యువతిని వెతుకుతున్న మరియు పోలీసు బలగాలు. వివరాలలోకి వెళ్ళితే బరిగెల శివకుమార్, బక్క శ్రావ్య అనే యువతి యువకులు బైక్ పై వెళ్తుండగా బోల్ల మత్తడి ప్రవహా%శీ%లో పడిపోయారు. శివ కుమార్ చెట్టు కొమ్మ పట్టుకొని బయట పడగా, శ్రావ్య నీటి లో కొట్టుకొనిపోయింది. యువతి ఆచూకీ దొరకలేదు.యువతి వాగ్దేవి ఇంజనీరింగ్ కళాశాల లో బి టెక్ ఫస్ట్ ఇయర్ చదువు తుంది అని తెలిపారు. యువతి తల్లి దండ్రులు కన్నీరుమున్నీరు అవుతుంటే పలువురు కంట తడి పెట్టించాయి.

## మొంధా తుఫాన్ బాధిత రైతులకు తక్షణమే పంట నష్టపరిహారం ఎకరాకు 25 వేలు అందించాలి


**- ఎమ్మార్వో కు వినతి పత్రం అందించిన బిఆర్ఎస్ నాయకులు**

**పర్వతగిరి , అక్టోబర్ 30 (ప్రజాజ్యోతి):** పర్వతగిరి మొంధా తుఫాన్ బాధిత రైతులకు తక్షణమే పంట నష్టపరిహారం ఎకరాకు 25 వేల రూపాయలు ప్రతి ఒక్క రైతుకు అందించాలని మండల తహశీల్దార్ వెంకటస్వామి కి మండల బిఆర్ఎస్ నాయకులు వినతి పత్రం అందజేశారు. ఈ సందర్భంగా మాజీ జిల్లా రైతు బంధు సభ్యులు చింతపట్ల సోమేశ్వర్ రావు గారు మాట్లాడుతూమండలంలో మొంధా తుఫాన్ ప్రభావితంతో కురిసిన భారీ వర్షాలకు పెద్ద మొత్తంలో రైతులకు భారీ పంట నష్టం జరిగింది. పత్తి, మొక్కజొన్న, వరి చేతికీ అంది వచ్చిన పంట వరదలో మునిగి నీళ్ల పాలు అవడంతో రైతులు నష్టాల ఊబిలో కూరుకు పోయారు. దీనిపై ప్రభుత్వం ఈ పంటల పై తక్షణమే వ్యవసాయ అధికారుల అధికారులచే సర్వే చేయించి నష్టపోయిన ప్రతి రైతుకు ఎకరాకు 25 వేల చొప్పున పంట నష్టపరిహారం చెల్లించాలని బీఆర్ఎస్ పార్టీ డిమాండ్ చేస్తుంది అన్నారు. కాంగ్రెస్ ప్రభుత్వంలో నాడు యూరియా దొరకక బ్లాక్ లో ఎక్కువ ధరకు కొనుగోలు చేసి పంట అంతత మాత్రమే పండిస్తుంటే నేడు భారీ వర్షాలతో రైతు పూర్తిగా దివాలా తీసే పరిస్థితి ఏర్పడిందని ఆవేదన వ్యక్తం చేశారు. కాంగ్రెస్ ప్రభుత్వం పంట నష్ట పోయిన ప్రతి రైతుకు నష్టపరిహారం అందించాలి లేని పక్షంలో రైతుల పక్షాన నష్టపరిహారం చెల్లించకపోతే బీఆర్ఎస్ పార్టీ రైతులకు మద్దతుగా పెద్ద ఎత్తున ధర్నా ,నిరసన,ఆందోళనలు చేస్తామని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో మాజీ జడ్పీటిసి లునావత్ పంతులు నాయక్, మాజీ ఎంపీటీసీ మాడుగుల రాజు, మాజీ సర్పంచ్ గుగులోత్ వెంకన్న, బిఆర్ఎస్ పార్టీ మండల రైతు అధ్యక్షులు బాల్లే వెంకట్రాజు, మండల యూత్ అధ్యక్షులు బూర శ్యామ్, గ్రామ పార్టీ అధ్యక్షులు మెరుగు వెంకటేశ్వర్లు, ప్రధాన కార్యదర్శి బోట్ల శ్రీకాంత్, సీనియర్ నాయకులు రంగు కుమార్, (ఫర్టిలైజర్) జంగ వీరమల్లు, పోకల మధు, గొలుసుల యాకయ్య, చిరుకోండ రమేష్, పంజాల భరత్, జంగ సురేందర్, బందారపు రంజిత్, అంజి నాయక్, భద్రు,రోహిత్ వినయ్ తదితరులు పాల్గొన్నారు.




## నూతన వధూవరులను ఆశీర్వదించిన డీసీసీ జిల్లా ఉపాధ్యక్షులు గంగం నర్సింహా రెడ్డి

**నర్మేట, అక్టోబర్ 30 (ప్రజా జ్యోతి):** నర్మేట మండల కేంద్రానికి చెందిన గోపగోని స్వామి గారి కుమార్తె వివాహ మహోత్సవానికి 1990 బ్యాచ్ మిత్రులు భారీ సంఖ్యలో హాజరై నూతన వధూవరులను అక్షితలతో ఆశీర్వదించారు.ఈ సందర్భంగా 1990 బ్యాచ్‌లో ప్రముఖ వ్యక్తిత్వంగా గుర్తింపు పొందిన గంగం నర్సింహా రెడ్డి గారు ప్రత్యేక ఆకర్షణగా నిలిచారు.స్నేహితులతో కలిసి హాజరైన ఆయనను అందరూ సాదరంగా ఆహ్వానించగా, వధూవరులను ఆశీర్వదించిన తీరు అక్కడి వారికి ఆనందాన్ని కలిగించింది.వేడుకలో పారునంది నాగరాజు శర్మ, పెద్ది వీరారెడ్డి, భానోత్ బల్ సింగ్ నాయక్, సీనియర్ టీఆర్ఎస్ నాయకుడు తెలంగాణ తిరుపతి, కందకట్ల నాగభూషణం, గోపగోని రాములు, జంగిటి రవి, ఉప్పుగల శ్రీధర్, ఏదునూరి సత్తయ్య, పిన్నింటి శ్రీనివాసరెడ్డి, వలకట్ల శంకర్, పోగుల బుచ్చిరెడ్డి, కొన్నే తిరుపతి తదితరులు పాల్గొన్నారు.



## పంట నష్టపోయిన రైతులకు నష్టపరిహారం అందించాలి

**- బీజేపీ మాజీ ఎంపిటిసి కుడికాల శ్రీధర్**

**పర్వతగిరి, అక్టోబర్ 30 (ప్రజాజ్యోతి):** అకాల వర్షాల వల్ల పంటలు దెబ్బతిని తీవ్రంగా నష్టపోయిన రైతులకు వరి, పంటకు 30వేల, అరటి తోటకు 50వేల రూపాయలు, పత్తి పంటకు ఎకరాకు 30 వేల రూపాయలు, కూరగాయల పంటలకు నష్టపరిహారం చెల్లించి ఆదుకోవాలని బీజేపీ జిల్లా నాయకులు, మాజీ ఎంపిటిసి కుడికాల శ్రీధర్ ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. పర్వతగిరి లో స్థానిక పార్టీ కార్యాలయంలో ఏర్పాటు చేసిన సమావేశంలో అయన మాట్లాడుతూ రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి రైతులకు నష్టపరిహారం ప్రకటించాలని కోరారు. అకాల వర్షాల వల్ల రైతులు తీవ్రంగా నష్టపోయారని ఆవేదన వ్యక్తంచేశారు.రైతుల సంక్షేమం కోసం కేంద్ర ప్రభుత్వం అమలు చేస్తున్న ఫసల్ బీమా యోజన పథకం రాష్ట్రంలో అమలు చేయాలని డిమాండ్ చేశారు.



## రోడ్డు ప్రమాదంలో ఆనారోగ్యాపాలై వ్యక్తి మృతి

**ఆత్మకూరు, అక్టోబర్ 30 (ప్రజాజ్యోతి):**ఇటీవల రోడ్డు ప్రమాదానికి గుర్రై గాయపడి అనారోగ్యానికి పాలైన తనుగుల ప్రభాకర్ మృతి చెందినట్టు వారి కుటుంబ సభ్యులు తెలిపారు.



ఆత్మకూరు మండల కేంద్రానికి చెందిన తనుగుల ప్రభాకర్ ఇటీవలే జరిగిన రోడ్డు ప్రమాదంలో అనారోగ్యానికి గుర్రై గురువారం మృతి చెందడం జరిగిందని వారి కుటుంబ సభ్యులు తెలిపారు. కుటుంబ సభ్యులు తెలిపిన ప్రకారం.. ఇటీవలే జాతీయ రహదారి (163) పై ఇండియన్ ఓవెర్సెస్ బ్యాంకు ఎదుట గుర్తు తెలియని కారు గుద్దడంతో అప్పటి నుండి తనుగుల ప్రభాకర్ అనారోగ్యనికి గుర్రై మరణించడని వారి కుటుంబ సభ్యులు ఆవేదన వ్యక్తం చేసారు. ఇప్పటికైన అధికారులు తనుగుల ప్రభాకర్ కుటుంబానికి న్యాయం చేయాలనీ వేడుకుంటున్నారు.

## భీమదేవరపల్లి మండలంలో మంత్రి పొన్నం పర్యటన

### మృతుని కుటుంబాన్ని పరామర్శ

**భీమదేవరపల్లి: అక్టోబర్ 30, (ప్రజా జ్యోతి)**ఃహుస్నాబాద్ నియోజకవర్గం



భీమదేవరపల్లి మండలం కొత్తపల్లి కల్వర్టు వద్ద అప్పని నాగేంద్రం వరద ఉధృతికి కొట్టుకుపోయి మృతి చెందిన ప్రాంతాన్ని మంత్రి పొన్నం ప్రభాకర్ పరిశీలించారు. అనంతరం కొత్తపల్లి లో వారి నివాసానికి వెళ్ళి కుటుంబ సభ్యులను పరామర్శించారు. నాగేంద్రం కుటుంబానికి ప్రభుత్వం నుండి అండగా ఉంటామని హామీ ఇచ్చారు.భీమదేవరపల్లి మండలంలోని గట్ల నర్సింగాపూర్ వద్ద భారీ వర్షాలకు గట్ల నర్సింగాపూర్ నుండి కొత్తకొండ వెళ్ళే ప్రధాన రోడ్డులో కల్వర్టు పూర్తిగా తెగిపోయిన ప్రదేశాన్ని మంత్రి పొన్నం ప్రభాకర్ పరిశీలించారు. కల్వర్టు తెగిన ప్రదేశం వైపు వాహనదారులు వెళ్లకుండా రోడ్డు పూర్తిగా క్లోజ్ చేయాలని పోలీసులకు సూచించారు.దెబ్బతిన్న కల్వర్టు ప్రాంతంలో హైలెవల్ బ్రిడ్జి నిర్మించేలా చర్యలు తీసుకుంటామని గ్రామస్థులకు హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో మండల అధ్యక్షులు చిట్టెంపల్లె ఐలయ్య, కాంగ్రెస్ నాయకులు కొలుగురి రాజు ,ఆదరి రవీందర్, మీస మహేష్, ప్రకాష్,ఎల్కతుర్తి వ్యవసాయ మార్కెట్ కమిటీ వైస్ చైర్మన్ స్రవంతి, కాంగ్రెస్ నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు.

## రైతాంగాన్ని ముంచిన అకాల వర్షం

### -తక్షణ సాయంతో రైతులను ఆదుకోవాలని డిమాండ్

**హసన్‌పర్తి,అక్టోబర్-29(ప్రజాజ్యోతి):**మండల వ్యాప్తంగా కురిసిన అకాల



జడివాన రైతాంగాన్ని తీవ్రంగా దెబ్బతీసింది. పంటలు కోతకు సిద్ధమవుతున్న వేళ ప్రకృతి కోపం ప్రదర్శించి, రైతుల కళ్లముందే కష్టార్జిత పంటను నీటమునిగేలా చేసింది. హసన్‌పర్తి మండలంలో బుధవారం కురిసిన భారీ వర్షాల వలన పంట పొలాలు నీటమునిగిపోయాయని ఆల్ ఇండియా ప్రోగ్రెస్ ఫోరం రాష్ట్ర నాయకులు నేదునూరి రాజమౌళి, సిపిఐ మండల కార్యదర్శి మెట్టు శ్యాంసుందర్ రెడ్డి తెలిపారు. ముఖ్యంగా ఎల్లాపూర్ గ్రామ పరిధిలో సుమారు వంద ఎకరాల్లో వరి పంట పూర్తిగా దెబ్బతిన్నదని వారు పేర్కొన్నారు.ప్రభుత్వం తక్షణమే వ్యవసాయ అధికారులను క్షేత్రస్థాయిలోకి దిగి నష్టాన్ని అంచనా వేసి రైతులకు తగిన పంట నష్టపరిహారం అందించాలని వారు డిమాండ్ చేశారు. రైతాంగం జీవనాధారమైన పంటలు ఇలాగే నష్టపోతే గ్రామీణ ఆర్థిక వ్యవస్థ దెబ్బతింటుందని ఆందోళన వ్యక్తం చేశారు.గురువారం రోజున నష్టపోయిన పంట పొలాలను నేదునూరి రాజమౌళి, మెట్టు శ్యాంసుందర్ రెడ్డి కలిసి ఎల్లాపూర్ గ్రామ శివారులో సందర్శించారు. ఈ సందర్భనలో రైతులు బొద్దిరెడ్డి సుదర్శన్ రెడ్డి, గంగిండ్ల ఈశ్వర్ రెడ్డి, గోపు బుచ్చిరెడ్డి, కల్వచర్ల ఈశ్వర్ లింగం, జూపాక శ్రీలత, ఆది రవీందర్, గోపరాజు రవి, ఎర్ర సుదర్శన్ తదితరులు పాల్గొన్నారు.ప్రభుత్వం తక్షణమే నష్టపరిహారం ప్రకటించి రైతాంగానికి ఊరట కల్పించాలని వారు విజ్ఞప్తి చేశారు.

# మొంథా తూఫాన్ బీభత్సం...తల్లడిల్లుతున్న అన్నదాతలు

### - తుఫాన్ తో రైతన్నకి తీరని నష్టం - పోలీసుల సేవలు బెష్ - జూకుంటకు గండి



**భీమదేవరపల్లి: అక్టోబర్ 30, (ప్రజా జ్యోతి) ః** బంగాళాఖాతంలో ఏర్పడిన 'మొంథా' తుఫాన్ తో తీవ్ర ప్రభావం చూపింది. ఈదురు గాలుల కారణంగా రైతులు అపార నష్టాన్ని చవిచూశారు. ముఖ్యంగా కోత దశకు వచ్చిన వరి పంటకు తీవ్ర నష్టం వాటిల్లి, అన్నదాతలనుకన్నీటిపర్యంతం మిగిల్చింది. ఈ తుఫాన్ బీభత్సం తో రైతుల కు తీవ్ర నష్టం వాటిల్లిందని ఆందోళన వ్యక్తం చేస్తున్నారు. హనుమకొండ జిల్లా భీమదేవరపల్లి మండలంలో రాష్ట్రంలోనే రికార్డు స్థాయిలో 42 సెంటీమీటర్ల వర్ష పాతం నమోదు అయింది. భారీ వర్షం ధాటికి బుధవారం రాత్రి కొత్తపల్లి గ్రామంలో కల్వర్టులోకి నీరు వెళ్లడానికి తీసిన కాలువలో పడి అప్పని నాగేంద్ర అనే వ్యక్తి మృతి చెందాడు. విశ్వనాథ కాలనీలో కాలువకు గండిపడి పంట పొలాల్లోకి నీరు చేరుతోంది. బొల్లోనిపల్లిలో సుమారు 25 ట్రాక్టర్ ట్రిప్పుల ధాన్యం కుప్పలు వాగు ప్రవాహంలో కొట్టుకుపోవడంతో రైతులకు తీవ్ర నష్టం వాటిల్లింది. కొత్తకొండ ,గట్ల నర్సింగాపూర్ గ్రామంలో వరద నీటి ప్రవాహానికి రహదారి కొట్టుకుపోయింది. పలు గ్రామాలలో ధాన్యం తడిసిపోయి రైతులకు కోలుకోలేని నష్టం వాటిల్లింది. **సహాయక చర్యలు నిమగ్నమైన ముల్కనూర్ ఎస్సై రాజు** ఃబుధవారం రాత్రి కురిసిన వర్షానికి కొత్తకొండ గ్రామం నుండి విద్యార్థులు ఇంటికి వెళ్లే క్రమంలో వర్షం ఎక్కువ అవడంతో దారిలో ఉన్న వాగు ఎక్కువగా రావడంతో ఇంటికి వెళ్లే పరిస్థితి లేకపోవడంతో సమాచారం అందుకున్న పోలీసులు విద్యార్థులను ముల్కనూర్ లోని మోడల్ స్కూల్ హాస్టల్ కి విద్యార్థులకు తరలించారు. వ్యవసాయ కూలీలు 6 మంది కూలీలను వీరభద్ర స్వామి వసతి గృహానికి తరలించారు. అనంతరం సమాచారం అందుకున్న ముల్కనూర్ పోలీసులు గట్ల నర్సింగాపూర్ నుండి కొత్తకొండ వెళ్లే దారి గట్ల నర్సింగాపూర్ లో గండి పడిందని, కొత్తకొండ నుండి మల్లారం వల్లే రహదారి గండి పడిందని తెలుసుకొని సహాయక చర్య లు చేపట్టారు. పోలీస్ చేసిన సేవలను మండల ప్రజలు ముల్కనూర్ ఎస్సై రాజు ,సిబ్బందిని అభినందిస్తున్నారు. **జూకుంట కి గండి** ఃమండలంలోని ముస్తఫాపూర్ వీరభద్ర నగర్ గ్రామంలో ని జూకుంటకు గండిపడింది. వరి పంట, మొక్కజొన్న పంటలు తీవ్ర నష్టం వాటిల్లిందని . గతంలో ఈ ప్రాంతం నుండి వేరే ప్రాంతానికి మట్టి తరలించే క్రమంలో చెరువులోకి వెళ్ళే కాలువను పూడ్చివేసి రోడ్డు సమానంగా చేయడం జరిగింది. ఇంత ముందు కూసిన వర్షానికి జాలుకుంటపై నుండి నీరు వెళ్లడం జరిగిందని , తీవ్ర నష్టం వాటిల్లిందని రైతు పాక సంపత్ ఆవేదన వ్యక్తం చేశారు. **స్పందించిన మండల వ్యవసాయ అధికారి** ఃభీమదేవరపల్లి మండలంలోని వ్యవసాయ అధికారి స్పందించారు. మండలంలోని సుమారుగా 6230 ఎకరాల వరి పంట ,300 ఎకరాల మొక్కజొన్న ,100 ఎకరాల పత్తి పంటలు రైతులు నష్టం వాటిల్లిందని సుమారుగా 3290 మంది రైతులు పంట నష్టం ప్రణాళిక తయారుచేసి ప్రభుత్వానికి నివేదిక పంపించామని భీమదేవరపల్లి మండల వ్యవసాయ అధికారి ఈ పద్మ తెలిపారు. **అందుబాటులో ఉండి ప్రమాదం జరగకుండా సేవలు అందిస్తున్న విద్యుత్ అధికారులు** ఃభీమదేవరపల్లి మండలంలోని విద్యుత్ అధికారులు వర్షాన్ని లెక్కచేయకుండా అందుబాటులో ఉంటూ ప్రజలకు విద్యుత్ ప్రమాదాలు జరగకుండా చూసుకుంటూ విధులను నిర్వర్తిస్తున్నారు. అడిషనల్ డివిజనల్ అధికారి తెలిపిన వివరాల ప్రకారం మండలంలోని తుఫాను తాకిడికి సుమారు 2 ట్రాన్స్ఫార్మర్లు, 33 విద్యుత్ స్తంభాలు ధ్వంసం అయినట్లు తెలిపారు. అంతరాయం లేకుండా విద్యుత్ యధావిధిగా అందించామని జరిగిన నష్టాన్ని నివేదిక తయారుచేసి ఉన్నత అధికారులకు పంపించామని తెలిపారు.నష్టపోయిన రైతులను ప్రభుత్వం సహాయం చేయాలని అన్నదాతలు కోరుతున్నారు.

# రైతుల పాలిట శాపంగా మారిన మొంథా తుఫాన్

### ప్రభుత్వం క్షేత్రస్థాయిలో పరిశీలించి రైతులకు తగిన నష్టపరిహారం అందించండి



**ఎల్కతుర్తి అక్టోబర్ 30 (ప్రజా జ్యోతి):** నిన్న కురిసిన తుఫాన్ ప్రభావం కారణంగా హనుమకొండ జిల్లా ఎల్కతుర్తి మండలంలోని వల్భాపూర్ గ్రామం కు చెందిన రైతు బుచ్చల స్వామి మాట్లాడుతూ, కోతులనడుమ శివారు నందు వరి పంటపొలం వేసి జీవనం కొనసాగిస్తున్నాను చివరి దశకు చేరుకున్న వరి పొలం మొత్తం ఎగువనుండి వస్తున్న పిల్ల వాగు వరి పొలం కొట్టుక పోయింది వడ్లు నెల్పపాలయ్యాయి రైతుకు తీవ్రమైన నష్టాన్ని మిగిలిచిన తుఫాన్ ప్రధానంగా వరి సాగుపై ఆధారపడి జీవనం సాగించే కష్టజీవులు.అయితే అనూహ్యంగా కురిసిన భారీ వర్షాలతో ఎకరాల వరి పంటలు నీట మునిగి పూర్తిగా నాశనం అయ్యాయి.తమ చెమటతో పండించిన పంట కళ్లముందే నశించిపోవడంతో రైతు శోకసముద్రంలో మునిగిపోయారు. వరి కోసేందు సిద్ధంగా మడులు తడిసి తడిసి మట్టిపాలు అవుతుండగా, పంట పొలాలు సరస్సుల్లా మారాయి.రైతు వేదనతో ప్రభుత్వాన్ని వేడుకుంటు "క్షేత్రస్థాయిలో పరిశీలించి మాకు తగిన నష్టపరిహారం అందించండి.""మా భవిష్యత్తును కాపాడండి, మా పంటకు న్యాయం చేయండి."ఈ విపత్తు నేపథ్యంలో వ్యవసాయ శాఖ అధికారులు తక్షణమే స్పందించి రైతులను ఆదుకోవాలి చివరి దశలో అప్పులు తెచ్చి ఆశతో వేసిన పంట కళ్లముందే మట్టి కొట్టుకుపోయింది ఇప్పుడు మా కుటుంబానికి చావే శరణ్యం" అని వాపోయాడు. కుటుంబసభ్యులు కూడా కన్నీరు పెట్టుకున్నారు.

# మొంథా తుపాన్ ఎఫెక్ట్..చేతికి వచ్చిన వరి అరటి పత్తి పంట నీళ్ల పాలు

-అన్నదాతలను ఆగం చేసిన మొంథా తుపాను-చేతికందొచ్చిన పంటను నీటి పాలు చేసిన రాకాసి





**సంగెం,అక్టోబర్30(ప్రజాజ్యోతి):** మొంథా తుఫాను ప్రభావంతో వరంగల్ జిల్లాలోవర్షాలు దంచికొట్టాయి.ఎడతెరపి లేకుండా రెండు రోజులపాటు కురిసిన భారీ వానలకు సంగెం మండలంలో వరి,పత్తి పంట దెబ్బతిన్నది.వర్షపు నీటిలో పంట నీట మునగడంతో వరి ఎన్నులునీటిలో తెలడుతున్నాయి .**రైతులను ఆగం చేసిన తుపాను:**సంగెం మండలంలోని భారీ వర్షానికి వరి పంట,అరటి తోటలు నెలకొరగగా కల్లాల్లో ఆరబోసిన ధాన్యం తడిచిపోయింది.వరి ధాన్యం నిల్వలు తడిసిపోయాయి.వర్షానికి ధాన్యం కొట్టుకుపోయింది.వర్షాలతో పంట పొలాలు నీట మునిగాయి.పత్తి పంట చేతికి వచ్చే పరిస్థితి లేదని రైతులు ఆందోళన చెందారు.**వర్షపు నీరు చేరి తడిసి ముద్దైన పంట:** వరంగల్ జిల్లాలో కురిసిన కుండపోత వానకు సంగెం మండలంలోని గ్రామాలలో వరి,అరటి,పత్తి,మిర్చి,పంటలు దెబ్బతిన్నాయి.ఈదురుగాలులకు వరి నేలవాలింది.వరి పొలాల్లోకి వర్షపు నీరు చేరగా,పత్తి పంట తడిసిముద్దైంది.మండలంలో వందలాది ఎకరాల వరి పంట నేలవాలింది.వరి కోతలు చేసి రోడ్లపై ఆరబెట్టిన ధాన్యం వర్షానికి తడిసి ముద్దైంది.**చేతికి వచ్చే దశలోమునిగినపంట:**మండలంలోఐకెపి,పీఏసీఎస్?,ఆధ్వర్యంలో అమ్మకానికి ఉంచిన వరి ధాన్యం తడిసి ముద్దైంది.ప్రభుత్వం తడిసిన వరి ధాన్యాన్నీ కొనుగోలు చేయాలని రైతులు డిమాండ్ చేస్తున్నారు.మండలం పై మొంథా తుఫాన్ తీవ్ర ప్రభావం చూపింది.ఎడతెరిపి లేకుండా కురిసిన భారీ వర్షం తీవ్ర నష్టాన్ని నింపింది.వేల ఎకరాల్లో పత్తి,వరి దెబ్బతింది.ధాన్యం కొనుగోలు కేంద్రాల్లోని ధాన్యం తడిసి ముద్దైంది.మండలంలో చేతికొచ్చే దశలో ఉన్న వరి,పత్తి పంట నీట మునిగింది.ఎకరాల్లో పత్తి,వరి పంట మునిగి రైతులు బోరున విలపించారు.పంట నష్టం అంచనా వేసి,పరిహారం చెల్లించాలని మండలంలో ఉన్న వరి అరటి పత్తి,పండించిన అన్నదాతలు కోరుతున్నారు.

# మైలారం రిజర్వాయర్ కింద ఉన్న పరివాహక ప్రాంతాల

**గ్రామాల ప్రజలు అప్రమత్తంగా ఉండాలి-డిప్యూటీ ఈ ఈ ఇరిగేషన్**

**రాయపర్తి అక్టోబర్ 30 ప్రజా జ్యోతి:** వరంగల్ జిల్లా రాయపర్తి మండలం మైలారం రిజర్వాయర్ కింద ఉన్న పరివాహక ప్రాంతాల గ్రామాల ప్రజలు అప్రమత్తంగా ఉండాలని డిప్యూటీ ఈ ఈ ఇరిగేషన్ అన్నారు. గురువారం గురువారం ఆయన మాట్లాడుతూ మొంథా తుఫాను కారణంగాకొండూరు,బురహాన్పల్లి,కాట్రపల్లి,మరియు మురిపిరాల గ్రామ చెరువుల వరద నీరు మైలారం రిజర్వాయర్ లోకి భారీగా చేరి రిజర్వాయర్ ఎఫ్ ఆర్ ఎల్ కి వచ్చినందు వల్ల నీటిని స్పిల్వే నుండి క్రిందకు విడుదల చేయడం జరిగింది. కావున పరివాహక గ్రామాలైన మైలారం,రాగన్నగూడెం పెరికేడు మరియు కొండాపూర్ గ్రామప్రజలు,పశువుల కాపరులు అప్రతముగా ఉండవలసినదిగా కోరుచున్నాము అన్నారు. ఈ సందర్భంగా ఆయనతో రైతులు అధికారులు పాల్గొన్నారు.

# టైలర్ షాపు అగ్నిప్రమాద బాధితునికి ఆర్థిక సాయం

**హసన్‌పర్తి,అక్టోబర్-30(ప్రజాజ్యోతి):** హసన్‌పర్తి మండల కేంద్రంలోని దినేష్ టైలర్ షాప్ లో వారం క్రితం సంభవించిన అగ్నిప్రమాదంలో తీవ్రంగా గాయపడ్డ బయ్య సదానందం ప్రస్తుతం ఎంజీఎం ఆసుపత్రిలో చికిత్స పొందుతూ ఉన్నాడు. ప్రమాదం తరువాత కుటుంబం తీవ్రమైన ఆర్థిక ఇబ్బందులు ఎదుర్కొంటోందని తెలుసుకున్న శ్రీ బాలాజీ పరపతి సంఘం సభ్యులు మానవతా దృక్పథంతో ముందుకు వచ్చి రూ.40,000లను ఆ కుటుంబానికి ఆర్థిక సహాయంగా గురువారం అందజేశారు.ఈ సందర్భంగా



సంఘ సభ్యులు మాట్లాడుతూ - బయ్య సదానందం త్వరగా కోలుకొని తిరిగి తన కుటుంబ సభ్యులు, బంధుమిత్రులతో కలిసి సుఖశాంతులతో జీవించాలనే ఆకాంక్షతో వెంకటేశ్వర స్వామి, పెద్దమ్మతల్లి ఆశీస్సులు కోరుకున్నామని తెలిపారు. ఈ కార్యక్రమంలో సంఘ సభ్యులైన పిట్టల కుమారస్వామి, పాపిశెట్టి శ్రీధర్, పాపిశెట్టి వెంకటేశ్వర్లు, దుర్గారామ్, ఆరెల్లి వెంకటస్వామి, ఎలుక రాజు సదానందం, ఉదయ్, శ్రీనివాస్, కృష్ణమూర్తి, కోడెల మురళి తదితరులు పాల్గొన్నారు.

# సీతంపేటలో పిచ్చికుక్కల విజృంభణ ఇద్దరికి గాయాలు

**హసన్‌పర్తి, అక్టోబర్ 30 (ప్రజాజ్యోతి):** హసన్‌పర్తి మండలంలోని సీతంపేట గ్రామంలో గురువారం పిచ్చికుక్కలు స్వైరవిహారం చేసి ప్రజలను భయభ్రాంతులకు గురి చేశాయి. గ్రామ వీధుల్లో తిరుగుతున్న పిచ్చికుక్క ఒకటి ఆకస్మాత్తుగా స్థానిక మహిళ కామెర సంధ్యారాణిపై దాడి చేసి ఆమె చేతికి తీవ్ర గాయాలు చేసింది. గాయపడిన సంధ్యారాణిని హసన్‌పర్తి ప్రాథమిక ఆరోగ్య కేంద్రానికి తరలించగా, అక్కడి ప్రధాన వైద్యాధికారి భార్గవ్ తక్షణం స్పందించి ప్రథమ చికిత్స అందించారు. అనంతరం మెరుగైన చికిత్స కోసం 108అంబులెన్సు ద్వారా మెడికల్ టెక్నీషియన్ నరేష్, పైలట్ నాగరాజు పర్యవేక్షణలో యంజియం ఆసుపత్రికి తరలించారు. గ్రామస్తులు పిచ్చికుక్కల విజృంభణపై ఆందోళన వ్యక్తం చేస్తూ, అధికారులు తక్షణ చర్యలు తీసుకోవాలని కోరుతున్నారు.



# రక్తదానం ప్రాణదానంతో సమానం

**- ములుగు జిల్లా ఎస్పీ శబరీష్**

**- పోలీస్ అమరవీరుల త్యాగాలకు నివాళిగా మెగా రక్తదాన శిబిరం**



**ములుగు జిల్లా స్టాఫ్ రిపోర్టర్ (ప్రజాజ్యోతి):** పోలీస్ అమరవీరుల సంస్మరణ సందర్భంగా ములుగు జిల్లా ఎస్పీ శబరీష్ ఆదేశాలమేరకు ములుగు డివిఆర్ ఫంక్షన్ హాల్‌లో ములుగు జిల్లా పోలీసు శాఖ ఆధ్వర్యంలో గురువారం మెగా రక్తదాన శిబిరం నిర్వహించారు. ములుగు జిల్లా ఎస్పీ శబరీష్ ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా హాజరై,శిబిరాన్ని ప్రారంభించి రక్తదానం చేసిన వారికి ప్రశంస పత్రాలను అందజేసి అభినందించారు. ఈ సందర్భంగా జిల్లా ఎస్పీ మాట్లాడుతూ..రక్తదానం అనేది ప్రాణదానంతో సమానం.ప్రాణాపాయ స్థితిలో ఉన్నవారి ప్రాణాలను రక్షించడంలో రక్తదానం కీలక పాత్ర పోషిస్తుంది.పోలీస్ అమరవీరుల స్మరణోత్సవాల సందర్భంగా యువత,ప్రజలు, ఆటో డ్రైవర్లు, పోలీస్ సిబ్బంది సుమారు 500 మంది స్వచ్ఛందంగా రక్తదానంలో పాల్గొనడం అభినందనీయమని అన్నారు.అలాగే విధి నిర్వహనలో ప్రాణత్యాగం చేసిన పోలీస్ అమరవీరుల త్యాగాలను సమాజం ఎప్పటికీ మరవదని,వారి స్మృతికి గుర్తుగా ప్రతి సంవత్సరం పోలీస్ ఫ్లాగ్ డే నిర్వహిస్తామని పేర్కొన్నారు. పోలీసులు కేవలం శాంతి భద్రతల పరిరక్షకులేకాకుండా, సేవా కార్యక్రమాల్లోనూ ముందుంటారని తెలిపారు. రక్తదానంపై ఉన్నఅపోహలను నమ్మకుండా ప్రతి ఒక్కరూ ముందుకురావాలని పిలుపునిచ్చారు.రక్తదానం వల్ల ప్రమాదాలు,అత్యవసర పరిస్థితులు,తలసేమియా వంటి వ్యాధులతో బాధ పడుతున్నవారికి ప్రాణ రక్షణ లభిస్తుందని తెలిపారు.ఈ రక్తదాన శిబిరంలో సుమారు 180 యూనిట్ల రక్తం సేకరించబడిందని తెలిపారు. ఈ కార్యక్రమంలో అదనపు ఎస్పీ శివం ఉపాధ్యాయ, ములుగు డీఎస్పీ రవీందర్, సీఐలు దయాకర్,సురేష్, ఆర్ఐలు స్వామి,సంతోష్, వెంకటనారాయణ,ఎస్సైలు, ములుగు జిల్లా ప్రభుత్వ ఆసుపత్రి సూపరింటెండెంట్ డాక్టర్ చంద్రశేఖర్,డాక్టర్ అనుష,ఆసుపత్రి సిబ్బంది, వరంగల్,ములుగు జిల్లా ఇండియన్ రెడ్ క్రాస్ సొసైటీ సభ్యులు,లయన్స్ క్లబ్ సభ్యులు,ప్రజలు,పోలీసు సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

# గోపాల్పూర్ చెరువు కోతతో మునిగిన కాలనీలు

**-పరిశీలించిన ఎమ్మెల్యే నాగరాజు**



**హసన్ పర్తి,అక్టోబర్-30 (ప్రజాజ్యోతి):**గ్రేటర్ వరంగల్ మున్సిపల్ కార్పొరేషన్ పరిధిలోని 56వ డివిజన్ గోపాల్పూర్ చెరువు కోత కారణంగా వివేక్ నగర్, అమరావతి నగర్ సహా పలు కాలనీలు నీటమునిగాయి. ఈ నేపథ్యంలో వర్ధన్నపేట నియోజకవర్గ ఎమ్మెల్యే కేఆర్ నాగరాజు గురువారం సాయంత్రం స్వయంగా ప్రాంతాన్ని సందర్శించి, ప్రజలతో మాట్లాడి పరిస్థితులను సమీక్షించారు.ఎమ్మెల్యే నాగరాజు ఈ సందర్భంగా మాట్లాడుతూ %-% చెరువు ఉప్పొంగి కాలనీలు మునిగిపోవడం దురదృష్టకరమని, ప్రజలను సురక్షిత ప్రాంతాలకు తరలించే చర్యలు వేగంగా చేపట్టాలని అధికారులను ఆదేశించారు. పునరావాస కేంద్రాల్లో తగిన ఆహారం, త్రాగునీరు, వైద్య సదుపాయాలు కల్పించాలని హన్మకొండ కలెక్టర్‌తో టెలిఫోన్‌లో చర్చించారు. మొంథా తుఫాన్ ప్రభావంతో వచ్చిన అకాల వర్షాల వలన ప్రజలు, ఆస్తులు నష్టపోవడం విచారకరమని తెలిపారు. బాధిత కుటుంబాలకు ప్రభుత్వం తరపున తగిన సహాయం అందించేలా చర్యలు తీసుకుంటామని ఎమ్మెల్యే హామీ ఇచ్చారు.ఈ సందర్భంలో స్థానిక కార్పొరేటర్ సిరంగి సునీల్, డివిజన్ అధ్యక్షుడు కొంక హరిబాబు, కాంగ్రెస్ నాయకులు కందుకూరి పూర్ణచందర్, అనిత, చింత రమేష్ తో పాటు కాలనీ ప్రతినిధులు, డివిజన్ నాయకులు పాల్గొన్నారు.

# ఇందిరమ్మ ఇండ్ల పట్టాల పంపిణీ




**వెంకటాపురం,అక్టోబర్ 30 (ప్రజాజ్యోతి):** కాంగ్రెస్ ప్రభుత్వం నిరుపేదల సొంతంటి కల నెరవేర్చడం కోసం ప్రతిష్టాత్మకంగా చేపట్టిన ఇందిరమ్మ ఇళ్ల పథకానికి సంబంధించి ఐటిడిఏ నుండి ఎస్టి కోటలో మంజూరైన లబ్ధిదారులకు గురువారం వెంకటాపురం కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షులు సయ్యద్ హుస్సేన్,ములుగు జిల్లా కిసాన్ కాంగ్రెస్ కమిటీ ప్రధాన కార్యదర్శి పల్నాటి ప్రకాష్ రావు చేతుల మీదుగా నూగూరు గ్రామపంచాయతీ పరిధిలో ఇందిరమ్మ ఇండ్లు మంజూరైన లబ్ధిదారులకు పట్టాలు పంపిణీ చేయడం జరిగింది.ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ కార్యకర్తలు మాజీ ప్రజా ప్రతినిధులు గ్రామస్తులు పాల్గొన్నారు.

## నూతన వధూవరులను ఆశీర్వదించిన కోటగిరి సతీష్ గౌడ్



**టేకుమట్ల అక్టోబర్ 30 ప్రజాజ్యోతి న్యూస్:** మండల కేంద్రంలోని పిఆర్ఎంఆర్ గార్డెన్స్ లో పంగిడిపల్లి మాజీ ఎంపీటీసీ గంధం వజ్ర సారయ్య దంపతుల కుమార్తె వివాహ వేడుకల్లో పాల్గొని నూతన వధూవరులను ఆశీర్వదించిన కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షుడు కోటగిరి సతీష్ గౌడ్.ఈకార్యక్రమంలోమండల ఉపాధ్యక్షుడు మాదం కొమరయ్య, బ్లాకు ఉపాధ్యక్షులు బొల్లికొండచినరాజయ్య,జిల్లా నాయకులు దొంతులశ్రీనివాస్,మండల కోశాధికారి శాస్త్రాల కిరణ్,మండల నాయకులు బిక్కినేని సంపత్ రావు,వంగ నరేష్,అల్లం ఓదెలు, తదితరులు పాల్గొన్నారు.

## మొంథా తుఫాన్ వల్ల పంట నష్టాన్ని ప్రభుత్వం ఆదుకోవాలి

**బిఎస్పీజిల్లా అధ్యక్షులు పొన్నం బిక్షపతిగౌడ్**

**టేకుమట్ల అక్టోబర్ 30 ప్రజాజ్యోతి న్యూస్ :**మండల కేంద్రంలోని కుందనపల్లి గ్రామంలో మొంథాతుఫాన్ వల్ల జరిగిన నష్టాన్ని రైతులతో,ప్రజలతో కలిసి ఉధృతంగా పారుతున్న వాగును పరిశీలించారు. ఈ సందర్భంగా పొన్నం



భిక్షపతిగౌడ్ మాట్లాడుతూ కుందనపల్లిగ్రామంలోకి వాగునీరు చేరడం ద్వారా ప్రజలు తీవ్రమైన నష్టాన్ని ఎదుర్కొంటున్నారని రైతులు ఆరుకాలం పండించిన పంట చేతికివచ్చేసమయానికి అకాల వర్షం వల్ల కొన్ని వందల ఎకరాల పత్తి,వరి పంటలు నేలమట్టంఅయ్యాయని గ్రామ నడిఒడ్డులోనిపోచమ్మగుడివద్దకునీరుచేరడంతోప్రజలుభయాందోళనకుగురయ్యారు.ప్రభుత్వం,అధికారులు తక్షణమే అత్యవసర ఆశ్రమ శిబిరాలను ఏర్పాటు చేసి త్రాగునీరు,వైద్యం అందించాలని అదేవిధంగా తుఫాన్ వల్ల సర్వం కోల్పోయిన ప్రజలను రైతులను గుర్తించివారికి సత్వరమేలబ్ధిచేకూర్చాలని లేనియెడల జిల్లా కలెక్టర్ ఆఫీస్ వద్ద తుఫాను వల్ల నష్టపోయిన ప్రజలతో రైతులతో కలిసి నిరసన కార్యక్రమాలు చేపడతామని తెలిపారు.ఈ కార్యక్రమంలో మాదుగుల ప్రకాష్, ఆరకొండ సదానందం, మాదుగుల రవి, నడిగోట రమేష్, ఆనువుల రాజయ్య, గ్రామ రైతులు ప్రజలు పాల్గొన్నారు.

# క్షేత్ర స్థాయిలో అందుబాటులో ఉంటూ ప్రజలను ఆదుకోవాలి : సీఎం రేవంత్ రెడ్డి

- తుఫాన్ ప్రభావిత ప్రాంతాల్లో ప్రభుత్వ అధికారుల సెలవులు రద్దు - తుఫాన్ నష్టంపై సమగ్ర నివేదిక సిద్ధం చేయాలి
- మంత్రులు, అధికారులు క్షేత్రస్థాయిలో పర్యటించాలి - ప్రాణ నష్టం సంభవించకుండా చర్యలు - 24x7 అత్యవసర సిబ్బంది అందుబాటులో ఉండాలి
- మొంథా తుఫాన్ సహాయక చర్యలపై జిల్లా కలెక్టర్ లతో వీడియో కాన్ఫరెన్స్ ద్వారా సమీక్షించిన సీఎం

**వరంగల్ జిల్లా కలెక్టరేట్ అక్టోబర్ 30 (ప్రజా జ్యోతి):** మొంథా తుఫాన్ నేపథ్యంలో మంత్రులు, అధికారులు ప్రభావిత ప్రాంతాలలో క్షేత్ర స్థాయిలో అందుబాటులో ఉంటూ ప్రజలను ఆదుకోవాలని సీఎం రేవంత్ రెడ్డి అన్నారు. మొంథా తుఫాన్ సహాయక చర్యలపై సీఎం రేవంత్ రెడ్డి, డిప్యూటీ సీఎం భట్టి విక్రమార్క మల్లు, మంత్రులు పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి, తుమ్మల నాగేశ్వర రావు, ఉత్తంకుమార్ రెడ్డి, సీతక్క, కోమటిరెడ్డి వెంకటరెడ్డి, పొన్నం ప్రభాకర్, కొండా సురేఖ, సీఎం సలహాదారు వేం నరేందర్ రెడ్డి, రాష్ట్ర ప్రధాన కార్యదర్శి కె. రామ కృష్ణారావులు, రాష్ట్ర ఉన్నతాధికారులతో కలిసి జిల్లా కలెక్టర్ లతో వీడియో కాన్ఫరెన్స్ ద్వారా సమీక్షించారు. కలెక్టరేట్ నుండి రాష్ట్ర పర్యావరణ, అటవీ, దేవాదాయ శాఖ మంత్రి కొండ సురేఖ, జిల్లా కలెక్టర్ డాక్టర్ సత్య శారద, డిసిపి అంకిత్ కుమార్,అదనపు కలెక్టర్ జి.సంధ్యారాణి, వరంగల్ నర్సంపేట ఆర్డీవోలు సుమ ఉమారాణి లు, ఎన్ డి ఆర్ ఎఫ్ టి మరియు సంబంధిత శాఖల అధికారులు హాజరయ్యారు. ఈ వీసీ లో సీఎం మాట్లాడుతూ శుక్రవారం వరంగల్,హుస్నాబాద్ ప్రాంతాల్లో ఏరియల్ సర్వే నిర్వహిస్తామని అన్నారు. తుఫాను ప్రభావిత ప్రాంతాల జిల్లా ఇంచార్జ్ మంత్రులు క్షేత్రస్థాయిలో పర్యటించి అందు బాటులో ఉండాలన్నారు. వారిని ఆదుకునేందుకు ప్రయత్నం చేయాలని.ప్రజలను ఆదుకునేందుకు ప్రభుత్వం సిద్ధంగా ఉన్నారు. అందుకు అవసరమైన అన్ని ప్రణాళికలను సిద్ధం చేస్తున్నామన్నారు. 16 జిల్లాలపై తుఫాను ప్రభావం ఉంటుందని వాతావరణ శాఖ హెచ్చరించిందని ఇది వరి కోతల కాలం అనుకోని ఉపద్రవం రైతులకు ఆవేదన మిగులుస్తోందన్నారు.అధికారులు అప్రమత్తంగా ఉండాలని..అందరి సెలవులు రద్దు చేసి క్షేత్రస్థాయిలో పర్యటించేలా చూడాలన్నారు. ఈదురు గాలులతో విద్యుత్ అంతరాయం కలగుండా విద్యుత్ శాఖ అప్రమత్తం గా ఉండాలని.రోడ్లపై బ్రిడ్జిలు, లో లెవల్ కాజ్ వే ల వద్ద, దెబ్బతిన్న రోడ్ల వద్ద ట్రాఫిక్ ను డైవర్ట్ చేయాలన్నారు. అవసరమైన చోట అత్యవసర వైద్య సేవలు అందించేలా చర్యలు తీసుకోవాలన్నారు వరంగల్ లో తుఫాన్ ప్రభావం ఎక్కువగా ఉన్న నేపథ్యంలో అవసరమైన చోట హైడ్రా సేవలను వినియోగించుకోవాలన్నారు. 24 గంటలు ఎప్పటి కప్పుడు పరిస్థితులను సమీక్షించాలని.అధికారులతో సమన్వయం చేసుకుని ఉమ్మడి జిల్లాల మంత్రులు కలెక్టర్లను ఎప్పటికప్పుడు అప్రమత్తం చేయాలన్నారు.వాగులు పొంగి పొర్లుతున్న నేపథ్యంలో స్థానిక ప్రజలను అప్రమత్తం చేసి ప్రమాదాలు జరగకుండా చూడాలని... ప్రాజెక్టుల ఇన్ ఫ్లో, అవుట్ ఫ్లో ఎప్పటికప్పుడు పర్యవేక్షించాలన్నారు.ప్రాణనష్టం, పశు నష్టం, పంట నష్టం జరగకుండా ఎప్పటికప్పుడు అప్రమత్తంగా ఉండాలని ఒక్కరి



ప్రాణాలకు నష్టం జరగడానికి వీల్లేదన్నారు.ఇదేవాదాయ శాఖ మంత్రి కొండ సురేఖ మాట్లాడుతూ వరంగల్ జిల్లాలో భారీ వర్షాలు కురిసిన నేపథ్యంలో ప్రజల ప్రాణాల రక్షణ కోసం జిల్లా యంత్రాంగం పటిష్ట చర్యలు తీసుకుందని అన్నారు. పునరావాస కేంద్రాల్లో ఉన్న ప్రజలకు నాణ్యమైన ఆహారం అందిస్తున్నామని, వరదలో చిక్కుకున్న వారికి డ్రోన్ ద్వారా ఆహారం ప్యాకెట్లు పంపిణీ చేశామని అన్నారు. లోతట్టు ప్రాంతాల ప్రజలకు ఎలాంటి ఇబ్బందులు లేకుండా జిల్లా కలెక్టర్ మరియు జిల్లా యంత్రాంగ అహర్నిశలు ప్రజల వెంటే ఉంటూ ఏర్పాటు చేస్తున్నారని, లోతట్టు ప్రాంతాల ప్రజలను పునరావాస కేంద్రాలకు తరలించుట మరిన్ని పడవలు కావాలని కోరారు.ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ జిల్లాలో అధిక వర్షపాతం వలన లోతట్టు ప్రాంతాల ప్రజలకు పునరావాసం కల్పించుటకు 9 పునరావాస కేంద్రాలను ఏర్పాటు చేసి దాదాపు 1100 మందికి షెల్టర్ కల్పిస్తూ మౌలిక వసతులు కల్పించామని అన్నారు. డి ఆర్ ఎఫ్ ఎన్ డి ఆర్ ఎఫ్ బృందం అందు బాటులో ఉంటూ లోతట్టు ప్రాంతాల ప్రజలకు అప్రమత్తం చేయుటలో జిల్లా యంత్రాంగం సహాయ సహకారాలు అందిస్తున్నారని కలెక్టర్ పేర్కొన్నారు. వీసీ అనంతరం కలెక్టర్ డాక్టర్ సత్య శారద సంబంధిత శాఖల అధికారులతో మాట్లాడుతూ లోతట్టు ప్రాంతాల వద్ద అధికారులు అప్రమత్తంగా ఉండాలని, అధికారులు ఎప్పటి కప్పుడు పర్యవేక్షణ చేస్తూ ఉండాలన్నారు. వర్ష ప్రభావం వల్ల కలిగిన నష్టాలను వివిధ శాఖల అధికారులు క్షుణ్ణంగా క్షేత్ర స్థాయి లో పరిశీలనలు జరిపి నివేదికలను సమర్పించాలన్నారు.అత్యవసర సహాయార్థం వరంగల్ జిల్లా కలెక్టరేట్ కంట్రోల్ రూమ్ టోల్ ఫ్రీ నెంబర్ 1800 425 3424. జి డబ్ల్యు ఎం సి 1800 425 1980 టోల్ ఫ్రీ నెంబర్ లకు సంప్రదించాలని కలెక్టర్ కోరారు. ఈ వీడియో కాన్ఫరెన్స్ లో సంబంధిత శాఖల అధికారులు పాల్గొన్నారు.

# వైద్యుల నిర్లక్ష్యం వల్ల పసికందు మృతి

**బంధువుల ఆందోళన**

**హనుమకొండ, జిల్లా ప్రతినిధి అక్టోబర్ 30 (ప్రజా జ్యోతి):** హనంకొండ నయీమ్ నగర్ ప్రాంతంలోని ఓ ఆసుపత్రిలో పసికందు వైద్యుల నిర్లక్ష్యం వల్ల మృతి చెందిందని రోగి బంధువులు ఆందోళనకు దిగారు. గురువారం మధ్యాహ్నం తమ బాబును తమకు ఇవ్వాలంటూ ఆస్పత్రి ఎదుట బైఠాయించారు. ఆపరేషన్ వికటించి బాబు మృతి చెందాడ ని ఆరోపించారు. మృతి చెందిన విషయాన్ని గోప్యంగా ఉంచారని విమర్శించారు. కరీంనగర్ జిల్లా హుజురాబాద్ గ్రామానికి చెందిన మహిళ డెలివరీ కోసం నయీమ్ నగర్ లోని ఓ ఆసుపత్రిలో చేరింది. నెలలు నిలకుండానే ప్రసవం జరగడంతో సమస్య తలెత్తింది. తల్లికి షుగర్ తో పాటు ఫిట్స్



వ్యాధి రావడం మూలంగా అత్యంత క్రిటికల్ గా ఉన్న కేసును అన్ని వివరాలు బంధువులకు చెప్పాకే అడ్మిట్ చేసుకున్నామన్నారు. పసికందు చనిపోయి కూడా 11 రోజుల తర్వాత ఆందోళన దిగడం పట్ల ఆశ్చర్యం వ్యక్తం చేశారు. ప్రతి విషయాన్ని రోగి బంధువులకు తెలియజేశాము. తల్లికి షుగర్ తో పాటు ఫిట్స్ రావడం వల్ల సమస్య తలెత్తింది. ఇద్దరు ప్రాణాలకు ముప్పు ఉన్నప్పటికీ రోగి బంధువులకు అన్ని వివరించి తల్లి ప్రాణాలను కాపాడినట్లు హాస్పిటల్ తెలిపారు.


# తరిగొప్పుల మండల కేంద్రంలో వరి-పత్తి- పంటలు నేలమట్టం

**అన్నదాతల ఆరుగాలం కష్టం వృథాం పరిహారం కోసం రైతుల విజ్ఞప్తి**





మొంథా తుఫాన్ ప్రభావంతో వరుస వర్షాలు కురుస్తుండటంతో తరిగొప్పుల మండల కేంద్రం లో రైతులు అపార నష్టాన్ని ఎదుర్కొంటున్నారు. వానాకాలం పంటల సాగు ప్రారంభమైనప్పటి నుంచి రైతులపై దెబ్బ మీద దెబ్బ పడుతూనే ఉంది. మొదట అనావృష్టి%ౌ% ఇప్పుడు అతివృష్టి రైతన్న జీవనాధారాన్నే ప్రశ్నార్థకంగా మార్చింది.కోతకు సిద్ధమైన వరి పంటలు నీటమునిగి నేలకూలిపోయాయి. ఐకేపీ కేంద్రాల్లో నిల్వ ఉంచిన ధాన్యం తడిసి మొలకలు రావడంతో రైతులు తీవ్ర ఆందోళన చెందుతున్నారు.పత్తి రైతుల పరిస్థితి మరింత తీవ్రం. బలమైన గాలులకు పత్తి గుత్తులు నేలకొరిగి, చేతికి అందాల్సిన దిగుబడులు ఒక్కసారిగా నష్టాల్లోకి జారిపోయాయి.తోటలుచాపచుట్టినట్టుగానేలపాలయ్యాయి.కల్లాల ్లో పెట్టిన మొక్కజొన్న వరద నీటిలో కలిసిపోయింది.మార్కెట్‌కి వెళ్లాల్సిన మిరప పొలాల్లోనే రాలిపోయింది.వాగులు, చెరువులు ఉద్ధృతంగా ప్రవహిస్తూ పంట పొలాలను ముంచెత్తుతున్నాయి.




చెరువుల మత్తడిపోవడంతో రాకాఫోకాలకు అంతర్యాయం ఏర్పడింది పలుచోట్ల పంటలు నీటిలో పాడైపోతున్నాయి. రవాణా అస్తవ్యస్తం కావడంతో రైతులు తమ పంటలను సురక్షిత ప్రాంతాలకు తరలించలేని పరిస్థితి.చేతికొచ్చినట్టే వచ్చి%ౌ% చాపచుట్టినట్టు పంట మొత్తం నేలకొరిగిపోయింది" అని తరిగొప్పుల రైతులు బాధ వ్యక్తం చేస్తున్నారు.వర్షం ఆగకపోవడంతో పంటను రక్షించలేక రైతులుఆవేదన చెందుతున్నారు.అన్నదాతల ఆరుగాలం కష్టం కళ్లెదుటే వృథా అవుతుండటంతో ప్రభుత్వం వెంటనే ముందుకు వచ్చి పెద్ద మొత్తంలో పంట నష్టపరిహారం ప్రకటించాలి, ముఖ్యంగా పత్తి మరియు వరి రైతులను ఆదుకోవాలని విజ్ఞప్తి చేస్తున్నారు.

## ఫసల్ భీమా యోజన పథకాన్ని తెలంగాణాలో అమలు పరుచాలి

**-కోరుకొప్పుల నాగేష్ గౌడ్ బిజెపి మండల అధ్యక్షులు**

**-జఫర్గడ్ మరియు లకు వినతిపత్రం అందచేత**




**ప్రజా జ్యోతి జఫర్ గడ్అక్టోబర్ 30ః**
జఫర్ గడ్ మండలం లో మెంథా తుఫాన్ కారణంగా జరిగిన నష్టం గురుంచి నిన్న కురిసిన వర్షం కారణంగా మండలం లో అన్ని గ్రామాలు జలమయం అయ్యాయి పంటలు నెలకొరిగాయి అయినా ప్రభుత్వం అధికారులు ఎలాంటి ముందస్తూ చర్యలు తీసుకోలేదు ఇప్పటికైన పంట నష్టం పైన అంచనా వేసి రైతులకు నష్టం పరిహారం చెల్లించాలి అని తెలియచేస్తున్నాము మరి ముఖ్యంగా మా బిజెపి ఆధ్వర్యంలో జఫర్ గడ్ మండల కేంద్రం లోని ముదిరాజ్ కాలనీ లో పర్యటించడం జరిగింది అక్కడ చాలా మంది అర్హులుగా ఉన్న వారికి ఇందిరమ్మ ఇండ్లు రాలేదు చిన్న చిన్న గదులలో కాపురాలు చేస్తున్న సదరు ముదిరాజ్ కుటుంబాలు రాత్రి వానకు జాగారలు చేస్తూ ఇంట్లోకి వచ్చిన నీళ్లు ఎత్తిపొస్తు ఉన్నారు వారి వంట సామాన్లు మొత్తం పూర్తిగా తడిసి ముద్ద అయ్యాయి కావున వారికి నిత్యావసర సరుకులు అందించి వారికి ఇందిరమ్మ ఇండ్లు మంజూరు చేయాలి అని కోరుతున్నాం పక్షపాతం లేకుండా ఇందిరమ్మ ఇండ్లు అర్హులకు ఇవ్వాలి .%ూవీ% ఫసల్ భీమా యోజన పథకం తెలంగాణలో అమలు చేసి రైతులకు నష్టం పరిహారం అందేల చూడాలి .బోళ్ల మత్తడి తండా దగ్గర ఎందుకు వరద నీరు నిలుస్తుందో అధికారులు పరిశీలన చేయాలి ఒక వేల అక్కడ భూమి ఏదైనా కబ్జా జరిగింద అనే విషయం పరిశీలన చెయాలి .అదే విధంగా అర్హులకు ఉజ్వల్ గ్యాస్ యోజన పథకం కింద గ్యాస్ పంపిణి జరిగేలా చూడగలరు అని బైరెడ్డి రాజేష్ రెడ్డికి కార్యాలయం లో చాడ రాజేందర్ రెడ్డి కి వినతిపత్రం అందివ్వడం జరిగింది .ఈ కార్యక్రమం లో మాజీ మండల అధ్యక్షులు కాల్వ రవీందర్ మాజీ జిల్లా కార్యవర్గ సభ్యులు బుర్ర తిరుపతి గౌడ్ మండల ఉపాధ్యక్షులు సింగారపు రమేష్ మన్ కి బాత్ మండల కన్వీనర్ గిరాగోని యాదగిరి గౌడ్ మండల కార్యదర్శి జఫర్ గడ్ శక్తి కేంద్రం ప్రముఖ్ మేకల పవన్ యాదవ్ బూత్ అధ్యక్షులు మొటుక ప్రేమ్ అన్నెబోయిన సంతోష్ కాడబోయిన శ్రీనివాస్ సంఘ గోపాల్ నర్సింగోజ్ స్వామి తో పాటుగా గ్రామస్తులు పాల్గొన్నారు.

# కోటగుళ్ల శిల్ప సంపద అద్భుతం

**భూపాలపల్లి ఆర్డీవో రవి**

**గణపేశ్వర స్వామికి ప్రత్యేక పూజలు**

**గణపురం ప్రజాజ్యోతి అక్టోబర్ 30ః** కాకతీయులు నిర్మించిన కోట గుళ్ళు



శిల్ప సంపద ఎంతో అద్భుతమని భూపాలపల్లి ఆర్డీవో రవి అన్నారు. కార్తీకమాస ఉత్సవాల్లో భాగంగా గురువారం స్వామివారికి ఆయన ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఈ సందర్భంగా ఆలయ అర్చకులు జూలపల్లి నాగరాజు వారిని సాదరంగా ఆహ్వానించి పూజా కార్యక్రమాలు నిర్వహించారు. అనంతరం ఆర్డిఓ ఆలయ విశిష్టతను అడిగి తెలుసుకున్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ మొదటిసారి ఆలయాన్ని సందర్శించడం జరిగిందని కోటగుళ్ళు ఆలయం రామప్పను పోలిన విధంగా ఉందన్నారు. మరోసారి ఆలయాన్ని సందర్శిస్తాననిఈ సందర్భంగా అన్నారు. పూజా కార్యక్రమాల అనంతరం అర్చకులు నాగరాజు ఆశీర్వచనాలు తీర్థప్రసాదాలను అందజేశారు. ఈ కార్యక్రమంలో ఆయన వెంట గణపురం తహసిల్దార్ మధురకవి సత్యనారాయణ స్వామి తదితరులు న్నారు.

## అశోక్, రమేష్ కుటుంబాన్ని పరామర్శించిన

**మాజీ జెడ్పిటిసి పంతులు నాయక్.**




**పర్వతగిరి, అక్టోబర్ 30 (ప్రజాజ్యోతి):**
పర్వతగిరి మండలంలోని గోపనపల్లి గ్రామ మాజీ ఉప సర్పంచ్ సూర అశోక్, మాజీ ఎంపీటీసీ సూర రమేష్ తండ్రి సూర మల్లయ్య ఇటీవల మృతి చెందారు. వారి పవిత్ర ఆత్మ కు శాంతి చేకూరాలని వారి చిత్ర పటానికి పూలమాల వేసి నివాళులు అర్పించి కుటుంబ సభ్యులను మాజీజెడ్పీటీసీ లునావత్ పంతులు నాయక్, మాజీ ఎంపీటీసీలు మాడుగుల రాజు పరామర్శించారు. ఈ కార్యక్రమంలో కర్నీళ్ళ మోహన్ రావు, మాజీ సర్పంచ్ పంజా మహేష్, బి ఆర్ ఎస్ యూత్ నాయకులు, ఇస్లావత్ హరీష్ నాయక్ తదితరులు పాల్గొన్నారు.

## మొంతా తుఫాన్ ప్రభావంతో నష్టపోయిన పంటలను పరిశీలించిన అధికారులు

**రైతులకు పలు సూచనలు**

**కొడకండ్ల, అక్టోబర్ 30 (ప్రజాజ్యోతి) :**
మొంతా తుఫాన్ ప్రభావంతో కురిసిన భారీ వర్షాల నేపథ్యంలో కోడకండ్ల మండల పరిధిలో నీట ముడిగిన పంట పొలాలను పాలకుర్తి వ్యవసాయ సహాయ సంచాలకుడు ఎ. పరుషరాం ఆధ్వర్యంలో, మండల వ్యవసాయ అధికారి కె. విజయ్ రెడ్డి, వ్యవసాయ విస్తరణ అధికారులు నవ్య, సరిత, ప్రియాంక తదితరులు మొండ్రాయి, రామవరం, కోడకండ్ల, రంగాపురం, నర్సింగాపురం గ్రామాలను సందర్శించి సుమారు 390 ఎకరాల మేర పంట నష్టం సంభవించినట్లు అంచనా వేశారు. అధికారులు రైతులతో పరస్పర చర్చలు నిర్వహించి, పొలాల్లో మునిగిపోయిన, నేలకు ఒరిగిపోయిన పంటల పరిస్థితిని పరిశీలించారు. పంటల ప్రస్తుత దశను దృష్టిలో ఉంచుకుని రైతులు తీసుకోవలసిన చర్యలపై విస్తృతంగా సూచనలు అందించారు. నిలబడిన పొలాలలో తీసుకోవాల్సిన జాగ్రత్తలు సూచించారు.పంట పొలాలు దశను బట్టి, తీసుకోవాల్సిన జాగ్రత్తలు, పిచికారి చేయాల్సిన మందులు, నీటి నిర్వహణ, తదితర అంశాలపై రైతులకు సూచనలు, సలహాలు ఇచ్చారు. అవసరమైతే మళ్లీ వ్యవసాయ శాఖ అధికారుల సలహాలు తీసుకోవాలని తెలిపారు. ఈ కార్యక్రమంలో పాలకుర్తి వ్యవసాయ సహాయ సంచాలకుడు ఎ. పరుషరాం, మండల వ్యవసాయ అధికారి కె. విజయ్ రెడ్డి , వ్యవసాయ విస్తరణ అధికారులు నవ్య, సరిత, ప్రియాంక, రైతులు పాల్గొన్నారు.

## పార్టీ కోసం కష్టపడి పని చేసినా ఫలితం లేదు

**అధిష్టానం పట్టించుకోవడం లేదు అందుకే రాజీనామా చేస్తున్న**

**సామాన్య కార్యకర్తగా పార్టీకి సేవ చేస్తా**

**బిజెపి మండల శాఖ అధ్యక్షులు ఊర నవీన్ రావు**



**గణపురం ప్రజాజ్యోతి అక్టోబర్ 30:** పార్టీ కోసం కష్టపడి పనిచేసిన ఎలాంటి ఫలితం లేదని ఎన్నో కష్టనష్టాలకోర్చి ఆర్థికంగా ఇబ్బందులు పడుతూ పార్టీ అభివృద్ధికి కృషి చేస్తున్నప్పటికీ అధిష్టానం పట్టించుకోకపోవడం వల్ల తాను బిజెపి మండల అధ్యక్ష పదవికి రాజీనామా చేస్తున్నట్లు ఊర నవీన్ రావు గురువారం ఒక ప్రకటనలో తెలిపారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ మండలంలో స్థానిక నాయకుల నుండి జిల్లా కార్యదర్శి వరకు అడుగు అడుగున నాకు అడ్డం వస్తున్నారని అని ఎన్నిసార్లు జిల్లా పార్టీ అదిష్టణానికి మొర పెట్టుకున్నా లాభం లేకుండ పోయిందనీ నేను ఇప్పటి వరకు మండల పార్టీ అభివృధి కోసం 10 నెలల కాలంలో లక్షలాది రూపాయలు ఖర్చు చేసినా కనీస గుర్తింపు జిల్లా పార్టీ నుండీ లేదని నవీన్ రావ్ ఆవేదన వ్యక్తం చేశారు. స్థానిక మండల నాయకులు నన్ను ఎపుడెప్పుడు బయటికి పంపించాలా అని చూస్తున్నారని జిల్లా పార్టీ కీ మొర పెట్టుకున్నా పట్టించుకున్న పాపాన పోలేదని మండల జిల్లా కార్యదర్శి మండలం కేంద్రం లోని కొందరు గల్లీ లీడర్లు అడుగుడుగునా నా ప్రతిష్టను దిగజారుస్తున్నారని చెప్పుకున్నా జిల్లా అధిష్టానం పట్టించుకున్న పాపన పోలేదని దీంతో మనస్థాపానికి గురైన నేను నా మండల అధ్యక్ష పదవికి మాత్రమే రాజీనామా చేస్తున్నానని నా ఒంట్లో ఊపిరి ఉన్నంత వరకు నేను భారతీయ జనతా పార్టీ కోసమే ఒక సామాన్య కార్యకర్త గా ఉంటానని ఈ సందర్భంగా తెలిపారు.

## నవీన్ యాదవ్ ను అత్యధిక మెజారిటీతో గెలిపించండి

**అన్ని వర్గాల ప్రజలను సమానంగా చూసే ఏకైక పార్టీ కాంగ్రెస్**

**జూబ్లీహిల్స్ ఉప ఎన్నికల ప్రచారంలో**

**భూపాలపల్లి ఎమ్మెల్యే గండ్ర సత్యనారాయణ రావు**

**గణపురం ప్రజాజ్యోతి అక్టోబర్ 30:**

జూబ్లీహిల్స్ ఉప ఎన్నికలో బీఆర్ఎస్ పార్టీకి ప్రజలు తగిన బుద్ధి చెప్పి, కాంగ్రెస్ పార్టీ అభ్యర్థి నవీన్ యాదవ్ కు ఓటేసి అత్యధిక మెజారిటీతో గెలిపించాలని భూపాలపల్లి ఎమ్మెల్యే గండ్ర సత్యనారాయణ రావు అన్నారు. గురువారం ఉదయం నుంచి మధ్యాహ్నం వరకు జూబ్లీహిల్స్ అసెంబ్లీ పరిధి 94వ డివిజన్ షేక్పేట లోని 35, 36, 37, 38 పోలింగ్ బూత్ హాజీజ్ బాగ్, అరవింద్ నగర్ కాలని లలో కాంగ్రెస్ పార్టీ జూబ్లీహిల్స్ అభ్యర్థి నవీన్ యాదవ్ గెలుపు కోసం భూపాలపల్లి ఎమ్మెల్యే గండ్ర సత్యనారాయణ రావు భూపాలపల్లి జిల్లా కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు, రాష్ట్ర ట్రేడ్ ప్రమోషన్ కార్పొరేషన్ చైర్మన్ అయిత ప్రకాష్ రెడ్డి, రాష్ట్ర వక్ఫ్ బోర్డు చైర్మన్ సయ్యద్ అజ్మతుల్లా హుసేని తదితరులతో కలిసి గల్లీ గల్లీ కలియ తిరుగుతూ, కరపత్రాలు పంచుతూ ఎన్నికల ప్రచారం నిర్వహించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ... సమాజంలోని అన్ని వర్గాల అభ్యున్నతే లక్ష్యంగా సీఎం రేవంత్ రెడ్డి ప్రజా ప్రభుత్వ కొనసాగుతుందన్నారు. ముఖ్యంగా మైనారిటీల సంక్షేమానికి కాంగ్రెస్ ప్రభుత్వం కట్టుబడి ఉందని, వారి హక్కులను కాపాడేందుకు తమ ప్రభుత్వం ఎప్పుడు ముందు వరుసలోనే ఉంటుందన్నారు. తెలంగాణ సమాజంలో అన్ని వర్గాల వారిని సమానంగా చూసే ఏకైక పార్టీ కాంగ్రెస్ పార్టీ అని అన్నారు. ప్రజలకు మంచి పనులు చేసి ఓట్లు అడుగుతున్నామని, ప్రజలను మరోసారి మోసం చేసేందుకు బీఆర్ఎస్ ప్రయత్నం చేస్తున్నదని అన్నారు. బడుగు, బలహీన వర్గానికి చెందిన సోదరుడు నవీన్ యాదవ్ కు ఓటేసి అత్యధిక మెజారిటీతో గెలిపిస్తే, అభివృద్ధి చేసి రాష్ట్రంలోనే జూబ్లీహిల్స్ నియోజకవర్గాన్ని నెంబర్ వన్ గా చేస్తాడని ఎమ్మెల్యే అన్నారు.



## మొంథా తుఫాన్ బాధిత రైతులకు తక్షణమే పంట నష్టపరిహారం అందించాలి

**- ప్రతి రైతుకు ఎకరాకు 25 వేల రూపాయలు అందించాలి**

**- బీఆర్ఎస్ పార్టీ మండల అధ్యక్షుడు బాల్నె వెంకన్న**



**చెన్నారావుపేట అక్టోబర్ 30 (ప్రజా జ్యోతి):** చెన్నారావుపేట మండలంలో తుఫాన్ ప్రభావితంతో కురిసిన భారీ వర్షాలకు పెద్ద మొత్తంలో రైతులకు భారీ పంట నష్టం జరిగింది. పత్తి, మొక్కజొన్న, వరి చేతికీ అంది వచ్చిన పంట వరదలో మునిగి నీళ్ల పాలు అవడంతో రైతులు నష్టాల ఊబిలో కూరుకు పోయారు. ఈ పంటలపై ఇంతవరకు సర్వే చేయించి రైతుకు ధైర్యం కల్పించాల్సిన ప్రభుత్వం, స్థానిక ఎమ్మెల్యే, వ్యవసాయ అధికారులు రైతులను పట్టించుకోకపోవడం శోచనీయమని అన్నారు. దీనిపై ప్రభుత్వం వెంటనే స్పందించి అధికారులచే సర్వే చేయించి నష్టపోయిన ప్రతి రైతుకు ఎకరాకు 25 వేల చొప్పున పంట నష్టపరిహారం చెల్లించాలని బీఆర్ఎస్ పార్టీ డిమాండ్ చేస్తుంది అన్నారు. కాంగ్రెస్ ప్రభుత్వంలో నాడు యూరియా దొరకక బ్లాక్ లో ఎక్కువ ధరకు కొనుగోలు చేసి పంట అంతత మాత్రమే పండిస్తుంటే.. నేడు భారీ వర్షాలతో రైతు పూర్తిగా దివాలా తీసే పరిస్థితి ఏర్పడిందని ఆవేదన వ్యక్తం చేశారు. గెలిచి గద్దెనెక్కినప్పుడు కాంగ్రెస్ ప్రభుత్వం ఇది ప్రజల ప్రభుత్వం అంటూ చెప్పుకొచ్చింది. నష్టాల్లో కూరుకుపోయిన రైతులను ఆదుకోవడంలో విఫలం అయింది. బీఆర్ఎస్ ప్రభుత్వంలో భారీ వర్షాలకు నష్టపోయిన రైతులకు ఆనాడు మాజీ శాసనసభ్యులు పెద్ది సుదర్శన్ రెడ్డి కేసీఆర్ ని తీసుకువచ్చి పార్టీలకు అతీతంగా రైతులకు పంట నష్టపరిహారాన్ని అందజేయడం జరిగింది. ఈనాడు కాంగ్రెస్ ప్రభుత్వం కనీసం నష్టపోయిన రైతుల వద్దకు వెళ్లి వారికి ధైర్యాన్ని ఇచ్చి పరిహారాన్ని చెల్లిస్తామని చెప్పకపోవడం పై కాంగ్రెస్ ప్రభుత్వానికి రైతుల పట్ల బాధ్యతలేని కాంగ్రెస్ ప్రభుత్వం కపట ప్రేమలు కురిపిస్తుందని అన్నారు. ఇప్పుడున్న శాసనసభ్యులు పంట నష్ట పోయిన ప్రతి రైతుకు నష్టపరిహారం అందించాలి లేని పక్షం లో రైతుల పక్షాన నష్టపరిహారం చెల్లించకపోతే బీఆర్ఎస్ పార్టీ పెద్ద ఎత్తున ధర్నా ,నిరసన,ఆందోళనలు చేస్తామని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలోమండల ఎన్నికల కన్వీనర్ జక్కు అశోక్ యాదవ్ . సొసైటీ చైర్మన్ మురహరి రవి, మండల వర్కింగ్ ప్రెసిడెంట్లు అనుముల కుమారస్వామి. అమ్మ రాజేష్. సొసైటీ డైరెక్టర్ జున్నుతుల మహేందర్ రెడ్డి. మాజీ సర్పంచ్ కుండె మల్లయ్య. మండల నాయకులు ములుక సాంబయ్య కవి. గ్రామ పార్టీ అధ్యక్షులు కందగట్ల సాంబయ్య. మండల సోషల్ మీడియా ఇన్చార్జ్ బోడ మురళి నాయక్. నాగేశ్వర్. ప్రవీణ్. రైతులు నాగెల్లి సాంబయ్య. వద్దే శంకర్. చింతం సతీష్. వద్దే రమేష్. తదితరులు ముఖ్య నాయకులు,రైతులు. పాల్గొన్నారు..

## మొంథా తుఫాన్‌కు దెబ్బతిన్న పంటలను పరిశీలించిన వ్యవసాయ శాఖ అధికారులు

**వరి ధాన్యం కొనుగోలు కేంద్రాలలో వరి ధాన్యం మొలకెత్తితే ఒక లీటర్ నీటికి 50 గ్రాముల ఉప్పు కలిపి పిచికారి చేయాలి**

**18 రెవెన్యూ గ్రామాలలో 6296 ఎకరాల వరి పంట 9 మిరప పంటలు దెబ్బతిన్నట్లు అంచనా**

**- పొలాల్లో నీటి నిలువలు లేకుండా చూసుకోవాలి - మండల వ్యవసాయ శాఖ అధికారి గుమ్మడి వీరభద్రం**



**రాయపర్తి, అక్టోబర్ 30 ,ప్రజా జ్యోతి :** వరంగల్ జిల్లా రాయిపర్తి మండలం లో మంగళ, బుధ గురువారాలలో కురిసిన మొ%శీ%తా తూఫాన్ వలన దెబ్బతిన్న పంటలను ఏ ఈ వో లు క్షేత్రస్థా యిలో గురువారం పరిశీలించారు. మండలంలోని 18 రెవిన్యూ గ్రామాలకుగాను 6296 ఎకరాలు వరి పంట, 9 మిరప పంటలు దెబ్బ తిన్నాయి అని దెబ్బతిన్న రైతుల పంట పొలాలను అధికారులు పరి శీలిస్తున్నారు. మండల వ్యవసాయ అధికారి గుమ్మడి వీరభద్రం,ఏఈవోలు పంటలను పరిశీలించారు. అలాగే వరి కొనుగోలు కేంద్రాలలో గాని వడ్ల కుప్పలు అరబోసి మొలకెత్తినవి ఏమైనా ఉంటే ఆ కుప్పలపై 50 గ్రామలు ఉప్పు ఒక్కలీటర్ నీటికీ కలిపి పిచికారీ చేస్తే వడ్లు మొలకతకుండా ఉంటాయి అని సూచనలు చెయ్యడం జరిగింది, అలాగే పొలంలో నీటి నిలువలు లేకుండా చూసుకోవాలి అని రైతులకు సూచించడం జరిగింది. తుఫాన్లు గంటలకు ఏర్పడిన నష్టాన్ని ప్రభుత్వానికి పంపించనున్నట్లు వరకు తెలిపారు. ఈ కార్యక్రమంలో ఏఈవోలు రాజేష్, సాయి, మనస్విని, రైతులు తదితరులు పాల్గొన్నారు

## మొంథా తుపాన్ వల్ల అన్నదాతలు ఆగమాగం వెంటనే ప్రభుత్వం ఆదుకోవాలి

**టీ. ఆర్. పి మండల నాయకుడు గండు కరుణాకర్ పటేల్**

**గణపురం ప్రజాజ్యోతి అక్టోబర్ 30:**

గణపురం మండల పరిధిలో అకాల వర్షం అన్నదాతలను ఆగమాగం చేసింది పంట నష్టం వాటిల్లిన రైతులను ప్రజాపాలన ప్రభుత్వం వెంటనే ఆదుకోవాలి అని గణపురం మండల టీ.ఆర్.పి నాయకుడు గండు కరుణాకర్ పటేల్ ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు.

ఈ సందర్భంగా కర్ణాకర్ మాట్లాడుతూ గణపురం మండలం లోని అన్ని గ్రామాలలో మొంథా తుఫాన్ కారణంగా



ఎడతెరిపిలేని భారీ వర్షాల కారణంగావరి పంట .పత్తి . ధాన్యం తడవడంతో రైతులకు భారీ నష్టం జరిగింది.

కావున రాష్ట్ర ప్రభుత్వం తక్షణమే నష్ట పరిహారం చెల్లించాలని ఈ సందర్భంగా డిమాండ్ చేస్తున్నానని అన్నారు.

మండలం లోని గ్రామాలలో ప్రజలకు ఏ సమస్యలు ఉన్న తెలంగాణ రాజ్యాధికార పార్టీ కార్యకర్తలు అందరూ ప్రజలకు అందుబాటులో ఉండాలని అన్నారు.

# సర్దార్ 150 ఐక్యత ప్రచారం ప్రారంభం పరిచయం




**జనగామ జిల్లా ప్రతినిధి, అక్టోబర్ 30 (ప్రజాజ్యోతి) :** కేంద్ర ప్రభుత్వం, యువజన వ్యవహారాలు మరియు క్రీడల మంత్రిత్వ శాఖ ఆధ్వర్యంలో మై భారత్ ద్వారా వికసిత భారత్ పాదయాత్రలను నిర్వహించనుందని, ఈ పాదయాత్ర వివరాలను మేర యువ భారత్ వరంగల్ జిల్లా డిప్యూటీ డైరెక్టర్ అన్వేష్ చింతల గురువారం జనగామ జిల్లా కేంద్రంలోని కలెక్టరేట్ సమావేశ మందిరంలో నిర్వహించిన విలేకరుల సమావేశంలో తెలియజేశారు. వీడియో కాన్ఫరెన్స్ ద్వారా రాజ్యసభ సభ్యుడు డాక్టర్ భగవత్ కరడ్ కార్యక్రమం గురించి విపులంగా వివరించారు. భారత ఉక్కు మనిషి సర్దార్ వల్లభాయ్ పటేల్ 150 ఒక జన్మదినాన్ని పురస్కరించుకొని భారత ప్రభుత్వం తరపున కేంద్ర యువజన సర్వీసులు మరియు క్రీడల మంత్రిత్వ శాఖ మై భారత ద్వారా అక్టోబర్ 6వ తేదీన సర్దార్ ఏ150 ఐక్యత మార్చి పేరుతో ఈ కార్యక్రమాన్ని ప్రారంభించిందని, భారతదేశం యొక్క ఖ్యాతిని చాటి చెప్పడం, మన ప్రజాస్వామ్య అంశాలని పరిపుష్టం చేయడంతో పాటుగా దేశం కోసం పాటుపడిన త్యాగధనులను స్మరించుకుంటూ యువతలో ఐక్యత భావాన్ని మరింత బలోపేతం చేయడం లక్ష్యంగా ఈ కార్యక్రమం రూపదిద్దుకుందని తెలిపారు. ప్రధానమంత్రి నరేంద్ర మోడీ దేశ నిర్మాణంలో ప్రజల భాగస్వామ్యం ఆలోచనను అనుసరించి రూపొందిన ఈ కార్యక్రమంలో కీలకమైన ప్రతి ఒక్కరిని యువత నుంచి వయో వృద్ధుల వరకు అందరూ పాలుపంచుకునేలా చేయనుందని అన్నారు. దేశ అభివృద్ధిలో యువత భాగస్వామ్యాన్ని ముఖ్యంగా యువత ద్వారా స్పష్టంగా బలోపేతం చేస్తూ భారత జాతి నిర్మాణంలో శ్రమించిన జాతీయ నాయకులకి ఘన నివాళి అర్పించనుందని, ఐక్యత, దేశభక్తి, సామాజిక బాధ్యత లను దేశ యువతలో పెంపొందించ చేయడము లక్ష్యంగా చేపట్టిన ఈ దేశవ్యాప్త కార్యక్రమం లో భాగంగా భారతదేశాన్ని ఏకతాటిపైకి తీసుకువచ్చిన నేతల త్యాగాలను స్మరించుకోనున్నారని తెలిపారు. ఈ కార్యక్రమంలో భాగంగా యువత తమ దైనందిన, సామాజిక జీవితంలో ఏక్ భారత్ , ఆత్మ నిర్భర్ భారత్ వంటి అంశాలను భాగం చేసుకునేలా ప్రోత్సాహం అందించనున్నారని, డిజిటల్ దశలో ప్రారంభం ఈ ప్రచార కార్యక్రమం కేంద్ర యువజన సర్వీసులు మరియు క్రీడా మంత్రిత్వ శాఖ మంత్రి డాక్టర్ మన్సుక్ మాండవియ చేతుల మీదుగా అక్టోబర్ 6న డిజిటల్ రూపంలో ప్రారంభమైందని, ఈ డిజిటల్ విధానంలో సోషల్ మీడియా వ్యాస రచన, సర్దార్ఏ150 యంగ్ లీడర్స్ ప్రోగ్రాం క్విజ్ కాంపిటీషన్స్ ఉండనున్నాయని తెలిపారు. ప్రచార దశ సర్దార్ఏ150 యూనిటీ మార్చ్ అనేది ఈ క్రింది దశల్లో దేశవ్యాప్తంగా నిర్వహించనున్నారని తెలిపారు. జిల్లాస్థాయి పాదయాత్రలు ( అక్టోబర్ 31 నుంచి నవంబర్ 25 వరకు). బిఅన్ని పార్లమెంట్ నియోజకవర్గాల పరిధిలో అన్ని జిల్లాల్లో మూడు రోజులపాటు 8 నుంచి పది కిలోమీటర్ల ప్రాంతాన్ని అనుసంధానం చేసేలా పాదయాత్రలు నిర్వహించనున్నారు. బిముందస్తు కార్యక్రమాల్లో భాగంగా హెల్త్ క్యాంప్స్, సర్దార్ వల్లభాయ్ పటేల్ జీవితం పై ప్రసంగాలు డ్రగ్స్ రహిత భారత దేశం పై ప్రతిజ్ఞలు చేయనున్నారు. బిపాదయాత్రలో భాగంగా సర్దార్ వల్లభాయ్ పటేల్ చిత్రపటానికి లేదా విగ్రహానికి నివాళు లర్పించడం ఆత్మ నిర్భరభారత్ ప్రతిజ్ఞ చేయటం ఏక భారత్ ఆత్మ నిర్వర్భారత్ వంటి వాటిపై సాంస్కృతిక కార్యక్రమాలు సర్టిఫికెట్ల ప్రధానం ఉండనుందని అన్నారు. బిరాష్ట్రాల్లో మరియు కేంద్ర పాలిత ప్రాంతాల్లోని యువజన సర్వీసుల శాఖ మంత్రులు స్థానిక లోక్సభ, రాజ్యసభ సభ్యులను కలుపుకొని జిల్లా అధికారులు, మై భారత్, ఎన్సిసి అధికారుల సమన్వయంతో ఆయా జిల్లాల్లో మరియు పార్లమెంటరీ నియోజకవర్గాల్లో ఈ పాదయాత్రలను నిర్వహించి క్షేత్రస్థాయిలో ప్రజలచే బలమైన భాగస్వామ్యాన్ని కల్పించి శక్తివంతమైన నాయకత్వం రూపొందించేందుకు కృషి చేస్తారు. జాతీయ మార్చ్ (నవంబర్ 26 నుంచి డిసెంబర్ 6 2025). బి సర్దార్ పటేల్ పుట్టిన ప్రాంతమైన కరంసద్ నుంచి కివాడియాలో ఉన్న స్టాచూ ఆఫ్ యూనిటీ వరకు 150 కిలోమీటర్ల మార్చ్ కొనసాగనుందనీ తెలిపారు. బిపాదయాత్ర జరిగే అన్ని ప్రాంతాల్లో మేరా యువభారత్, ఎన్ఎస్ఎస్, ఇతర యువ నాయకులతో ముందస్తు కార్యక్రమాలు, సామాజిక అభివృద్ధి కార్యక్రమాలు చేపట్టనున్నారు. బి భారతదేశం యొక్క విశిష్ట సంస్కృతిని సర్దార్ పటేల్ జీవితం రూపంలో 150 పిట్ స్టాప్ ల ద్వారా తెలియజేయనున్నారు. కేంద్ర మంత్రితో 150 మంది యువ నాయకులు ఈ పాదయాత్రలో కలిసి నడవనున్నారు. బిప్రతిరోజు సాయంత్రం సర్దార్ పటేల్ యొక్క జీవితం మరియు విజయాలని సర్దార్ గాథ పేరుతో సుప్రసిద్ధ స్కాలర్లుతెలియజేయనున్నారు. అన్నిరకాలైనరిజిస్ట్రేషన్,కార్యక్రమా లుమైభారత్పోర్టల ద్వారా నిర్వహించబడతాయని తెలియజేశారు. భారతదేశ వ్యాప్తంగా ఉన్న యువత ఈ కార్యక్రమాల్లో నమోదు చేసుకోవడానికి మరియు చారిత్రాత్మక అంశంలో భాగస్వామ్యం పంచుకోవడానికి ఆహ్వానించబడుతున్నారు. ఈ కార్యక్రమాన్ని మేరా యువభారత్ వరంగల్, కాకతీయ యూనివర్సిటీ, వివిధ విద్యా సంస్థలు సంయుక్తంగా నిర్వహించనున్నాయని తెలిపారు. ఈ కార్యక్రమంలో మేర యువ భారత్ వరంగల్ జిల్లా డిప్యూటీ డైరెక్టర్ అన్వేష్ చింతల, కేంద్ర సమాచార ప్రసార మంత్రిత్వ శాఖ ఫీల్డ్ పబ్లిసిటీ ఆఫీసర్ శ్రీధర్ సూరునేని, డీపీఆర్వో బి.పల్లవి, డివైఎస్ఓ ఆఫీస్ సూపరింటెండ్ ప్రసాద్, పాదయాత్రకు భారత ప్రభుత్వం చే నామినేట్ చేయబడిన అంజిరెడ్డి , తదితరులు పాల్గొన్నారు.

## మొంత తుఫాను కారణంగా దెబ్బతిన్న పంటలను పరిశీలించిన మాజీ టిపిసిసి కార్యదర్శి బిల్లా సుధీర్ రెడ్డి,కాంగ్రెస్ పార్టీ మండల నాయకులు



**రాయపర్తి అక్టోబర్ 30 ప్రజా జ్యోతి:** వరంగల్జిల్లా రాయపర్తి మండలంలోని 40 గ్రామాలలోమొంతా తుఫాన్ కారణంగా మంగళ ,బుధవారాలలో కురిసిన భారీ వర్షానికిజరిగిన పంట నష్టం ను మండలం లో జరిగిన బీభత్సమును గురువారం తుఫాన్ ప్రభావిత ప్రాంతాలను సందర్శించడం జరిగిందనీ అన్నారు. వుకళ్ళు ,మైలారం రోడ్ డ్యాము వద్ద భారీగా పంట నష్టం జరిగిందన్నారు., మండలంలో ఉన్న తుఫాన్ ప్రభావాల వలన ఏర్పడ్డ పరిస్థితి ని ఎప్పటికప్పుడు సమాచారాన్ని పాలకుర్తి నియోజకవర్గం ఎమ్మెల్యే యశస్విని రెడ్డికి వివరించడం జరిగిందనీ మాజీ టిపిసిసి కార్యదర్శి బిల్లా సుధీర్ రెడ్డి ,మండల కాంగ్రెస్ పార్టీ నాయకులు తెలిపారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతుమండలంలో జరిగిన పంట నష్టాలను గుర్తించి తక్షణమే చర్యలు తీసుకోవాలని అధికారులను ఫోన్ లో ఆదేశించడం జరిగిందని తడిసిన దాన్యాన్ని మొత్తం ప్రభుత్వం కొనుగోలు చేస్తుంది అని రైతులకు ఎమ్మెల్యే యశస్విని రెడ్డి పూర్తి హామీ ఇచ్చారు అని తెలిపారు. తీవ్ర వర్షాలకు ఇండ్లు కూలిన వారికి వెంటనే ప్రభుత్వ సహాయం అందించాలని తాసిల్దారు ను ఆదేశించారు అన్నారు. పంట నష్ట%శీ% అంచనా వేసి ప్రభుత్వం కు రిపోర్ట్ పంపించాలని వ్యవసాయ శాఖ అధికారులను ఆదేశించారు. అన్నారు. ఈ కార్యక్రమంలో మాజీ మండల పార్టీ అధ్యక్షులు మాచర్ల ప్రభాకర్, ఎండి నయీమ్, భూక్యా సమ్మయ్య ,కాశీనాథం, బొమ్మల కళ్యాణ్, యాదవ్, డీజే శీను శీను ముదిరాజ్ తడితరులు పాల్గొన్నారు.

## జిజిహెచ్ ను సందర్శించిన అదనపు కలెక్టర్ పింకేష్ కుమార్



**జనగామ జిల్లా ప్రతినిధి, అక్టోబర్ 30 (ప్రజాజ్యోతి) :** అదనపు కలెక్టర్ పింకేష్ కుమార్ గురువారం జిజిహెచ్ జనగామ హాస్పిటల్ ను సందర్శించి రేడియాలజీ విభాగాన్ని పరిశీలించారు. ఈ కార్యక్రమంలో డిఆర్డీవో జనగాం, డిపిఎం జనగాం , ఏఈపిఆర్, ఆర్ఎంఓ తదితరులు పాల్గొన్నారు.

## రైతులకు అండగా ఉండండి ధాన్యం కొనుగోలు లో ప్రత్యేక శ్రద్ధ

### ధాన్యం కొనుగోలు కై స్పెషల్ డ్రైవ్ : జిల్లా కలెక్టర్ రిజ్వాన్ బాషా షేక్



**జనగామ జిల్లా ప్రతినిధి, అక్టోబర్ 30 (ప్రజాజ్యోతి) :** ప్రతి సీజన్లో ధాన్యం కొనుగోళ్లకు ప్రభుత్వం అత్యంత ప్రాధాన్యత ఇస్తుందని, నిన్న కురిసిన భారీ వర్షం నేపథ్యంలో రైతులకి ఇబ్బందులు కలగకుండా యుద్ధ ప్రాతిపదికన ధాన్యం కొనుగోలు జరగాలని జిల్లా కలెక్టర్ రిజ్వాన్ భాషా షేక్ అధికారులను ఆదేశించారు. ధాన్యం కొనుగోలు పైన అదనపు కలెక్టర్ రెవిన్యూ, ఆర్డీఓ లు, మార్కెటింగ్, డిఆర్ డిఓ, వ్యవసాయ, తహసీల్దార్లు, ఎంపీడీఓలు, తదితర శాఖలకు చెందిన గ్రామ, మండల, జిల్లా స్థాయి అధికారులతో కలెక్టర్ వీడియో కాన్ఫెరెన్స్ ద్వారా రివ్యూ చేసి పలు ఆదేశాలు జారీ చేసారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ ఆరుగాలం శ్రమించి రైతులు పండించిన పంట నష్టం కాకుండా అధికారులు బాధ్యతాయుతంగా పనిచేసి ధాన్యం కొనుగోలును వేగవంతం చేయాలన్నారు. కేంద్రాలకు వచ్చిన ధాన్యాన్ని వెంటనే తేమ శాతం చూసి కొనుగోలు చేయాలని, వర్షం వల్ల పూర్తిగా తడిసిన ధాన్యాన్ని వెంటనే బాయిల్డ్ రైస్ మిల్ లకు తరలించాలన్నారు. నవంబర్ మొదటి వారంలో ఇంకా ఎక్కువ దాన్యం వచ్చే అవకాశం ఉంటుందని, ఈలోగా కేంద్రాలలో ఉన్న ధాన్యం కొనుగోలు ప్రక్రియ పూర్తి స్థాయిలో వేగవంతం గా జరగాలన్నారు. ధాన్యం కొనుగోలు విషయంలో ప్రభుత్వం అత్యంత ప్రాధాన్యత ఇస్తున్న క్రమంలో అధికారులు కూడా అంతే శ్రద్ధగా బాధ్యతగా విధులు నిర్వహించాలని ఏమాత్రం నిర్లక్ష్యంగా ఉన్నా చర్యలు తప్పవని కలెక్టర్ హెచ్చరించారు. ప్రతి ధాన్యం కొనుగోలు కేంద్రాన్ని జిపిఓ, స్పెషల్ ఆఫీసర్లు ఎప్పటికప్పుడు మానిటరింగ్ చేస్తూ పర్యవేక్షణ చేయాలని ప్రతి కేంద్రంలో మూమెంట్ రిజిస్టర్ పక్కాగా నిర్వహణ జరిగేలా చూడాలన్నారు. అలాగే ప్రతి కేంద్రంలో ఫ్లెక్సీ పైన రాష్ట్ర, జిల్లా కంట్రోల్ రూమ్ నెంబర్లు తప్పక ప్రదర్శించాలన్నారు. ట్రాక్ షీట్ అప్డేషన్ ఎప్పటికప్పుడు జరగాలని, ప్రతి కేంద్రంలో కనీస మౌలిక వసతులు ఉండాలన్నారు. జిల్లావ్యాప్తంగా ఏర్పాటుచేసిన అన్ని ధాన్యం కేంద్రాలలో కొనుగోలు ప్రక్రియ సజావుగా జరగాలని రైతులకు ఎలాంటి ఇబ్బంది కలగకూడదని, అన్ని ప్రక్రియల నిర్వహణ సరిగ్గా ఉండాలని, నిర్లక్ష్యం చేస్తే చర్యలు తప్పవని కలెక్టర్ తెలిపారు.

## సీనియర్ జర్నలిస్ట్ కుటుంబాన్ని పరామర్శించిన

### టి.ఆర్.పీ జిల్లా అధ్యక్షుడు రవి పటేల్



**గణపురం ప్రజాజ్యోతి అక్టోబర్ 30:**గణపురం మండలం లక్ష్మారెడ్డి పల్లె గ్రామంలో తెలంగాణ స్టేట్ జర్నలిస్ట్ యూనియన్ భూపాలపల్లి జిల్లా అధ్యక్షుడు ఎడ్ల సంతోష్,తల్లి,తండ్రి ఎడ్ల నరోజన, సాంబయ్య ఇటీవల అనారోగ్యంతో బాధ పడుతున్నారని తెలుసి వారి కుటుంబాన్ని పరామర్శించిన తెలంగాణ రాజ్యాధికార పార్టీ జిల్లా అధ్యక్షులు రవి పటేల్ వారి యోగ క్షేమాలు అడిగి తెలుసుకున్నారు వారి వెంట టీ.ఆర్.పి నాయకులు వున్నారు

# శ్యామల చెరువులో ఉప్పొంగిన నీరు

**నీట మునిగిన బొడ్రాయి ప్రాంత గృహాలు**

**-గ్రామ నాయకుల ఏకతాటిపై చర్య.. నాలా వెడల్పుతో ఉపశమనం**




**హసన్ పర్తి,అక్టోబర్-30 (ప్రజాజ్యోతి):** గత రెండు రోజులుగా కురుస్తున్న భారీ వర్షాల కారణంగా హసన్ పర్తి మండలం భీమారంలోని శ్యామల చెరువు మత్తడి వద్ద నీరు నదిలా ప్రవహిస్తూ చుట్టుపక్కల కాలనీలు, బొడ్రాయి ప్రాంతంలోని గృహాలను ముంచెత్తింది. ఒక్కసారిగా పెరిగిన నీటి మట్టం కారణంగా ప్రజలు తీవ్ర ఆందోళనకు గురయ్యారు.పరిస్థితి అత్యవసరంగా మారడంతో గ్రామ పెద్దలు, స్థానిక నాయకులు కుల, మత, రాజకీయాలకు అతీతంగా ఒక్కతాటిపై చేరి తక్షణ చర్యలు చేపట్టారు. ఎప్పటి నుంచో సన్నగా ఉన్న నాళాను మున్సిపల్ జేసీబీ సహాయంతో వెడల్పు చేయించడంతో నీరు నిల్వ తగ్గి పరిసర ప్రజలకు కొంత ఉపశమనం లభించింది.ఈ క్రమంలో ప్రహరీ గోడ కూల్చివేతకు ఇంటి యజమాని బూర సురేందర్ గౌడ్ సహకరించడంతో పనులు వేగంగా పూర్తయ్యాయి. ఈ సందర్భంగా నాయకులను ఏకతాటిపై నిలబెట్టి ప్రజల సమస్య పరిష్కారానికి కృషి చేసిన సంబంధిత అధికారికి గ్రామస్థులు కృతజ్ఞతలు తెలిపారు.మానవ హక్కుల సంఘం జిల్లా అధ్యక్షుడు అడ్డునూరి యాదగిరి మాట్లాడుతూ %-% "ఇలాంటివి మళ్లీ జరగకుండా ఉండేందుకు నాలా పైన ఉన్న అన్ని అక్రమ నిర్మాణాలను కూల్చివేయాలి. ప్రజల సమస్యలను పట్టించుకొని శాశ్వత పరిష్కారం చూపాలని కమిషనర్ గారు దృష్టి సారించాలి" అని విజ్ఞప్తి చేశారు. ఈ కార్యక్రమంలో కార్పొరేటర్ జక్కుల రజితవేంకటేశ్వర్లు, సంగాల విక్టరీబాబు, 55వ డివిజన్ బిఆర్ఎస్ అధ్యక్షుడు అటికం రవీందర్, గుంజె సాయికుమార్, భీమారం గ్రామ బిఆర్ఎస్ అధ్యక్షుడు రాయకంటి సురేష్, నాతి సమ్మయ్య, కాంగ్రెస్ నాయకులు గడ్డం శివరాం, ఆకుల కుమార్, రాయకంటి సుధాకర్, బూర శరత్, బీజేపీ నాయకులు పప్పుల రమేష్, నాతి రమేష్, వల్లల శ్రీధర్, జక్కుల విజయకుమార్, తోట రమేష్, దేశిని భరత్, పల్లపు రవికుమార్, కొండేటి హరీష్ తదితరులు పాల్గొన్నారు.

## నష్టపోయిన రైతుల వరి పంటలను సందర్శించిన సిపిఐ బృందం



**ఎల్కతుర్తి అక్టోబర్ 30 (ప్రజా జ్యోతి)**
సిపిఐ హనుమకొండ జిల్లా కార్యదర్శి కర్రే బిక్షపతి మాట్లాడుతూ, వేలాది ఎకరాల్లో పంట నష్టం వరి మొక్కజొన్న పత్తి మిర్చి కంది చిరుధాన్యాలు హనుమకొండ జిల్లాలో దాదాపు అన్ని మండల కేంద్రాలో పాటు అన్ని గ్రామాలలో వరి మొక్కజొన్న పత్తి ఇతర పంటలు తుపాను వలన ఎల్కతుర్తి మండలంలోని గోపాల్పూర్ లో ఊట్కూరి ప్రభాకర్ కు చెందిన కోళ్ల ఫామ్ కు నీళ్లు వచ్చి దాదాపుగా మూడు లక్షల విలువ చేసే కోడి పిల్లలు చనిపోవడం జరిగింది అదేవిధంగా పెండ్యాల సాంబయ్య వరి పొలం రెండెకరాలు నేలమట్టమయ్యాయి పోలేని శ్రీనివాసరావు వరి పొలం నీటా మునగడం జరిగింది అదేవిధంగా పెండ్యాల నాగరాజు 3 లెగ దూడలు తాళ్లవాగు లో కొట్టుకపోవడం జరిగింది బావుపేటకు చెందిన పోలాటి సంపత్ రావు 150 వడ్ల బస్తాలు కొట్టుకపోవడం జరిగింది ఇలాంటివి ఎన్నో ఆస్తి నష్టం జరిగిందని ఆయన అన్నారు. తుపాను ఈ రాష్ట్రాన్ని నిండుగా ముంచిందని ప్రభుత్వం ఈ తుపాను జాతీయ విపత్తుగా ప్రకటించాలని రాష్ట్రవ్యాప్తంగా కొట్టిన భారీ వర్షాలతో చేతికి వచ్చిన వరి పంటలు మొక్కజొన్న పత్తి మిర్చి కంది చిరుధాన్యాలు రైతాంగాన్ని కోల్కోలేని అపారమైన నష్టం వాటిలిందని దీన్ని ప్రభుత్వం వెంటనే జాతీయ విపత్తుగా ప్రకటించి రైతులకు ఆర్థిక సహాయం అందించాలని ఆయన ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో సిపిఐ జిల్లా కార్యవర్గ సభ్యులు కర్రె లక్ష్మణ్, రైతు సంఘం జిల్లా ప్రధాన కార్యదర్శి వుట్కూరి రాములు, దళిత హక్కుల పోరాట జిల్లా అధ్యక్షులు నిమ్మల మనోహర్, సిపిఐ గ్రామ కార్యదర్శి సూర మొగిలి, సహాయ కార్యదర్శులు జూపాక రవీందర్, కర్రే రాజు, రైతులు కోదాటి రాజేశ్వరరావు, చంద్రమౌళి, రైతులు తదితరులు పాల్గొన్నారు.

# వల్లభాపూర్ లో వర్షం బీభత్సం

**ఇల్లు కూలి కుటుంబాలు నిరాశ్రయులు**

**ప్రభుత్వం తక్షణమే పునర్నిర్మాణ సహాయం అందించి ఆదుకోవాలి**

**ఎల్కతుర్తి అక్టోబర్ 30 (ప్రజా జ్యోతి)**
హనుమకొండ జిల్లా ఎల్కతుర్తి మండలంలోని వల్లభాపురం గ్రామంలో బుధవారం కురిసిన భారీ వర్షాలు గ్రామంలో తీవ్ర నష్టం మిగిల్చాయి. వర్షపు నీటితో మట్టి బీటలువేసి రెండు ఇల్లు కూలిపోయాయి.పోతిరెడ్డి ప్రభాకర్ తండ్రి కొమురయ్య, పడిదల స్వామిరావు తండ్రి రాజేశ్వరరావు గృహాలు ధ్వంసమయ్యాయి. ఇళ్లలో ఉన్న నిత్యావసర వస్తువులు, గృహోపకరణాలు మొత్తం నీటిలో మునిగి నాశనమయ్యాయని బాధితులు వాపోయారు. అలాగే ఆళ్ళ రాంబాబు తండ్రి ఓదెలు ఇంటి బాత్రూమ్‌లు కూలిపోయి కుటుంబం తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటోంది. వర్షాల ప్రభావంతో ఇల్లు కూలిపోవడంతో బాధితులు కన్నీటి పర్యంతమై,ప్రభుత్వం వెంటనే పునర్నిర్మాణ సహాయం అందించి ఆదుకోవాలి అంటూ అధికారులు స్పందించాలని కోరుకున్నారు.



## రైతులను అన్నివిధాలా ఆదుకోవాలి

**-యాదవ సంఘం జిల్లా అధ్యక్షుడు మిరాల భాస్కర్ యాదవ్**



**తంగళ్ళపల్లి అక్టోబర్ 30:(ప్రజా జ్యోతి):** తడిసినా దాన్యాన్ని కొంటామని హామీ ఇచ్చిన వ్యవసాయ శాఖ మంత్రి మాట నిలబెట్టుకోవాలి అని రాజన్న సిరిసిల్ల జిల్లా యాదవ సంఘం అధ్యక్షుడు మిరాల భాస్కర్ యాదవ్ అన్నారు. తంగళ్లపల్లి మండలంలోని గోపాలరావు పల్లె గ్రామంలోని అలాగే వివిధ వరి దాన్యం కొనుగోలు సెంటర్ లను పరిశీలించిన మిరాల భాస్కర్ యాదవ్. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ రైస్ మిల్లర్లు రైతులను ఇబ్బందులకు గురి చేయకుండా అధికారులు పర్యవేక్షించాలని డిమాండ్ చేస్తున్నామన్నారు. ప్రభుత్వం నిర్లక్ష్యం కారణంగానే అన్నదాతలు తీవ్ర ఇబ్బందులకు గురవుతున్నారు అన్నారు. ఇప్పటికైనా అధికారులు స్పందించి వెంటనే ధాన్యాన్ని కొనుగోలు చేయాలని, పూర్తిస్థాయిలో వారికి నష్టపరిహారం చెల్లించాలని అన్నారు. వ్యవసాయ బావుల వద్దకు, గొర్ల ను మేపడానికి వెళ్లేవారు జాగ్రత్తలు తీసుకోవాలని అన్నారు, వర్షాలు వచ్చేటప్పుడు ఎవరు బయటకు వెళ్లవద్దని, కరెంటు స్తంభాల వద్ద ఉండవద్దని కోరారు.

## నేడు ముస్తాబాద్ పట్టణంలో 2 కె రన్

**స్థానిక ఎస్సై సిహెచ్ గణేష్ ఆధ్వర్యంలో**



**ముస్తాబాద్: అక్టోబర్ 30( ప్రజా జ్యోతి ):** ముస్తాబాద్ మండలం లోని యూత్ సభ్యులకు గ్రామాల యువతకు నమస్కారం పోలీస్ అమరవీరుల సంస్మరణ వారోత్సవాలలో భాగంగా శుక్రవారం నాడు ముస్తాబాద్ మండల కేంద్రంలో మండల స్థానిక ఎస్సై గణేష్ ఆధ్వర్యంలో 2 కె రన్ నిర్వహించ బడుతుంది అని తెలిపారు,కావున యువత, ప్రజలు, నాయకులు, అధిక సంఖ్యలో పాల్గొని పోలీస్ అమరవీరుల త్యాగాలను స్మరిస్తూ వారి సేవలను గుర్తు చేసుకుని వారికి నివాళులర్పించాలని తెలిపారు,

## నీట మునిగిన లక్ష్మి హోమ్స్



**కరీంనగర్ టౌన్, అక్టోబర్ 30 (ప్రజాజ్యోతి):**
బుధవారం కురిసిన భారీ వర్షానికి కొత్తపల్లి మండలం లోని మల్కాపూర్ లో లక్ష్మీ హోమ్స్ పూర్తిగా నీట మునిగాయి. లక్ష్మి హోమ్స్ ముందు రోడ్ చెరువును తలపించింది. అందులో నివాసం ఉంటున్న కుటుంబాలు గురువారం రోడ్ పై బైటాయించారు.సుడా ఛైర్మన్ కోమటి రెడ్డి నరేందర్ రెడ్డి పరిశీలించి వె ఇండ్లు,తాత్కాలికంగా నీటిని బయటకు పంపించారు. సమస్యను శాశ్వతంగా పరిష్కరిస్తామని నరేందర్ రెడ్డి హామీ ఇచ్చారు.

## రైతన్న బతుకు ఆగం చేసిన మొంథా తుఫాన్

**-పంటలు నష్టపోయిన రైతులను ప్రభుత్వం ఆదుకోవాలి**

**-బిజెపి మండల అధ్యక్షుడు దంచనాల శ్రీనివాస్**



**సైదాపూర్,అక్టోబర్30 ( ప్రజాజ్యోతి ):** తెలంగాణ రాష్ట్రంలో కురిసిన భారీ వర్షాలకు నష్టపోయిన రైతులకి రాష్ట్ర ప్రభుత్వం నష్టపరిహారం చెల్లించాలని సైదాపూర్ బిజెపి మండల అధ్యక్షుడు దంచనాల శ్రీనివాస్ డిమాండ్ చేశారు. గురువారం ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో శ్రీనివాస్ మాట్లాడుతూ.. మండల వ్యాప్తంగా మొంథా తుఫాన్ బీభత్సంతో చేతికందిన పంటలు వరి, పత్తి, మొక్కజొన్న నీటమునిగి వేల ఎకరాల్లో నష్టపోయిన రైతులను పంటనష్టపరిహారం ప్రభుత్వం చెల్లించి ఆదుకోవాలని కోరారు.కొన్ని వర్షాలు కురిసిన ప్రతిసారి మండలంలోని గ్రామాలలో వంతెనలు లేక నీటి ప్రవహంతో రాకపోకలు నిలిచిపోతున్నాయని ఆవేదన వ్యక్తం చేశారు. రాష్ట్ర మంత్రి నియోజకవర్గ ఎమ్మెల్యే పొన్నం ప్రభాకర్ చొరవ తీసుకుని త్వరితగతిన వంతెనలు నిర్మించి మండల ప్రజలకు రవాణా సౌకర్యం కల్పించాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో బిజెపి నాయకులు పాల్గొన్నారు.

# మొంథా తుఫాన్ సహాయక చర్యలపై వీడియో కాన్ఫరెన్స్ ద్వారా సమీక్షించిన సీఎం

**తుఫాన్ ప్రభావిత ప్రాంతాల్లో ప్రభుత్వ అధికారుల సెలవులు రద్దు**

**తుఫాన్ నష్టంపై సమగ్ర నివేదిక సిద్ధం చేయాలి**

**మంత్రులు, అధికారులు క్షేత్రస్థాయిలో పర్యటించాలి**




**హనుమకొండ అక్టోబర్ 30(ప్రజాజ్యోతి)**

మొంథా తుఫాన్ నేపథ్యంలో మంత్రులు, అధికారులు ప్రభావిత ప్రాంతాలలో క్షేత్ర స్థాయిలో అందుబాటులో ఉంటూ ప్రజలను ఆదుకోవాలని సీఎం రేవంత్ రెడ్డి అన్నారు. మొంథా తుఫాన్ సహాయక చర్యలపై సీఎం రేవంత్ రెడ్డి, డిప్యూటీ సీఎం భట్టి విక్రమార్క మల్లు, మంత్రులు పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి, తుమ్మల నాగేశ్వర రావు, ఉత్తంకుమార్ రెడ్డి, సీతక్క, కోమటిరెడ్డి వెంకటరెడ్డి, పొన్నం ప్రభాకర్, కొండా సురేఖ, సీఎం సలహాదారు వేం నరేందర్ రెడ్డి, రాష్ట్ర ప్రధాన కార్యదర్శి కె. రామ కృష్ణారావులతో కలిసి అన్ని జిల్లా కలెక్టర్ లతో వీడియో కాన్ఫరెన్స్ ద్వారా సమీక్షించారు. ఈ వీడియో కాన్ఫరెన్స్ లో జిల్లా కలెక్టర్ స్నేహ శబరీష్ పాల్గొన్నారు. ఈ సందర్భంగా సీఎం రేవంత్ రెడ్డి మాట్లాడుతూ ప్రతి ధాన్యం కొనుగోలు కేంద్రానికి మండల స్థాయి అధికారి ఇంచార్జిగా పెట్టాలని, ధాన్యం కొనుగోలు చేయడం, అవసరమైన గన్ని బ్యాగులు, టార్పాలిన్ కవర్లు అందుబాటులో పెట్టుకోవడం, ధాన్యం తరలింపు, అవసరమైతే స్థానికంగా ధాన్యం స్టోర్ చేయడం వంటి పనులు చేపట్టాలని అన్నారు. ప్రతి రోజు ధాన్యం కొనుగోలు కేంద్రం నుండి కలెక్టర్ కు క్షేత్రస్థాయి పరిస్థితులపై రిపోర్ట్ అందించాలని అన్నారు. ప్రతి కలెక్టరేట్ కార్యాలయంలో కంట్రోల్ రూమ్ ఏర్పాటు చేయాలని, ధాన్యం కొనుగోలు ప్రభుత్వానికి చాలా కీలకమని, జిల్లా కలెక్టర్లు ప్రత్యేకంగా శ్రద్ధ పెట్టి క్షేత్ర స్థాయిలో పని చేయాలని అన్నారు. మొంథా తుఫాన్ వల్ల దెబ్బతిన్న రోడ్ల వద్ద వాహనాల రాకపోకలు నిలిపి వేయాలని అన్నారు. ఉధృతంగా ప్రవహించే వాగులు, నీటి వనరుల సమాచారం తెలుసుకొని, వాటికి సమీపంలో ఉన్న రోడ్లు, వంతెనలపై రాకపోకలను నిలిపివేయాలని, దీని కోసం స్థానిక పోలీస్ అధికారుల సహకారం తీసుకోవాలని అన్నారు. ఉమ్మడి వరంగల్ జిల్లాలో భారీ వర్షాలు పడటం వల్ల తీవ్రంగా నష్టం జరిగిందని అన్నారు. పంట కోతల సమయంలో ఇలాంటి తుఫాన్ రావడం దురదృష్టకరమని, రైతులకు మొంథా తుఫాన్ తీవ్ర ఆవేదన కలిగించిందని సీఎం తెలిపారు. తుఫాన్ ప్రభావిత ప్రాంతాలలో ప్రభుత్వ అధికారుల సెలవులు రద్దు చేయాలని, ప్రతి అధికారి క్షేత్ర స్థాయిలో అందుబాటులో ఉంటూ పని చేయాలని అన్నారు. వరదల నేపథ్యంలో విద్యుత్ పునరుద్ధరణ యుద్ధ ప్రాతిపదికన జరిగేలా యాక్షన్ ప్లాన్ సిద్ధం చేయాలని, విద్యుత్తు స్తంభాలు, ట్రాన్స్ ఫార్మర్, ఇతర పరికరాలు ఫీల్డ్ లో సిద్ధం పెట్టుకోవాలని, విద్యుత్ సిబ్బంది సెలవులు రద్దు చేయాలని, మొబైల్ ట్రాన్స్ ఫార్మర్ లు సన్నద్ధం చేయాలని, ప్రజలకు నిరంతరాయ విద్యుత్ సరఫరా ఉండేలా చూడాలని అన్నారు. తుఫాన్ వల్ల ప్రాణ నష్టం జరగకుండా అధికారులు జాగ్రత్తలు తీసుకోవాలని అన్నారు. ఉమ్మడి జిల్లా ఇంచార్జి మంత్రులు క్షేత్ర స్థాయిలో అందుబాటులో ఉంటూ ప్రజలను ఆదుకోవాలని అన్నారు. డిజాస్టర్ మేనేజ్మెంట్ యాక్ట్ క్రింద అవసరమైతే ఫంక్షన్ హాల్ లను వినియోగిస్తూ పంటలను స్టోర్ చేయాలని అన్నారు. ఎస్.డి.ఆర్.ఎఫ్ బృందాలను అవసరమైన జిల్లాలకు తరలించాలని అన్నారు. తుఫాన్ ప్రభావిత ప్రాంతాలలో కలెక్టరేట్ లలో టోల్ ఫ్రీ నెంబర్ ఏర్పాటు చేయాలని అన్నారు. లోతట్టు ప్రాంతాల ప్రజలను సురక్షిత ప్రాంతాలకు తరలించాలని, అక్కడ వారికి అవసరమైన వైద్యం, ఆహారం, ఇతర ఏర్పాట్లు చేయాలని అన్నారు. డిప్యూటీ సీఎం భట్టి విక్రమార్క మల్లు మాట్లాడుతూ....తుఫాన్ కారణంగా విద్యుత్ సమస్యలు రాకుండా అవసరమైన చర్యలు డిస్కం అధికారులు తీసుకోవాలని, తుఫాన్ కారణంగా దెబ్బతిన్న 33/11 కేవి సబ్ స్టేషన్, 33 కేవి, 11 కేవి లైన్లను ఇప్పటికే 75 శాతం వరకు మరమ్మత్తు చేసి సిద్ధం చేయడం జరిగిందని అన్నారు. తుఫాన్ నేపథ్యంలో కలెక్టర్లు అందుబాటులో ఉన్న నిధులు వినియోగించాలని డిప్యూటీ సీఎం సూచించారు. నీటి పారుదల, పౌర సరఫరాల శాఖ మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డి మాట్లాడుతూ..అసిస్టెంట్ ఇంజనీర్ నుంచి చీఫ్ ఇంజనీర్ వరకు అప్రమత్తంగా ఉండాలని, కొనుగోలు కేంద్రాలలో అవసరమైన మేర టార్పాలిన్ కవర్లు అధికంగా అందుబాటులో పెట్టాలని అన్నారు. తడిసిన ధాన్యం కొనుగోలు చేసి బాయిల్డ్ రైస్ మిల్లులకు తరలించేందుకు చర్యలు తీసుకోవాలని మంత్రి ఆదేశించారు. వ్యవసాయ శాఖ మంత్రి తుమ్మల నాగేశ్వర రావు మాట్లాడుతూ... మొంథా తుఫాన్ వల్ల అంచనాల కంటే రెట్టింపు వర్షాలు పడ్డాయని, రైతులు తీవ్రంగా నష్ట పోయారని అన్నారు. వెంటనే క్షేత్రస్థాయిలో వెళ్ళి పంట నష్టం ప్రతిపాదనలు తయారు చేయాలని అన్నారు. తడిసిన ధాన్యం ఈ రోజే వెంటనే బాయిల్డ్ రైస్ మిల్లులకు తరలించాలని అన్నారు. తడిసిన ధాన్యం కొనుగోలుకు కార్యాచరణ సిద్ధం చేయాలని అన్నారు. రెవెన్యూ శాఖ మంత్రి పొంగులేటి శ్రీనివాస రెడ్డి మాట్లాడుతూ లో లెవల్ కల్వర్ట్ దగ్గర పోలీసు భద్రత ఏర్పాటు చేసి ప్రయాణాలు అడ్డుకోవాలని అన్నారు. ప్రాణ, ఆస్తి నష్టం జరగకుండా అన్ని చర్యలు తీసుకోవాలని అన్నారు. దేవాదాయ శాఖ మంత్రి వర్యులు కొండ సురేఖ మాట్లాడుతూ.. వరంగల్ జిల్లాలో భారీ వర్షాలు కురిసిన నేపథ్యంలో ప్రజల ప్రాణాల రక్షణ కోసం జిల్లా యంత్రాంగం పటిష్ట చర్యలు తీసుకుందని అన్నారు. పునరావాస కేంద్రాల్లో ఉన్న ప్రజలకు నాణ్యమైన ఆహారం అందిస్తున్నామని, వరదలో చిక్కుకున్న వారికి డ్రోన్ ద్వారా ఆహారం ప్యాకెట్లు పంపిణీ చేశామని అన్నారు. ప్రధాన కార్యదర్శి కె రామకృష్ణారావు మాట్లాడుతూ... మొంథా తుఫాన్ తెలంగాణ రాష్ట్రంపై తీవ్ర ప్రభావం చూపిందని అన్నారు. మరో 2 రోజుల పాటు భారీ వర్షాలు కురిసే అవకాశం ఉన్నందున అధికారులు అప్రమత్తంగా ఉండాలని అన్నారు. తుఫాన్ కారణంగా వచ్చిన భారీ ఆస్తి నష్టం నేపథ్యంలో ప్రజలకు అండగా నిలిచేలా ప్రభుత్వ యంత్రాంగం పని చేయాలని అన్నారు. ఆర్ అండ్ బీ, పంచాయతీ రాజ్ సంబంధించి దెబ్బతిన్న రోడ్లు యుద్ధ ప్రాతిపదికన తాత్కాలిక మరమ్మత్తులు చేసి వాహనాల రాకపోకలను వీలైనంత మేరకు పునః ప్రారంభించాలని అన్నారు. రాష్ట్ర వ్యాప్తంగా దెబ్బతిన్న కాల్వలు, తెగిపోయిన చెరువులు, మీడియం ప్రాజెక్టుల నష్టం అంచనాలను తయారు చేయాలని అన్నారు. ఈ వీడియో సమావేశంలో జి డబ్ల్యూ ఎం సి కమిషనర్ చాహత్ బాజ్ పాయ్ అదనపు కలెక్టర్ వెంకటరెడ్డి సంబంధిత జిల్లా అధికారులు తదితరులు పాల్గొన్నారు.



# హనుమకొండ జిల్లాలో 229.6 ఎంఎం వర్షపాతం నమోదు

**భీమదేవరపల్లి మండలం లో అత్యధిక వర్షపాతం**

**నగరంలో 15 కాలనీల్లో తీవ్ర వరద ప్రభావం**

**హనుమకొండ జిల్లా కలెక్టర్ స్నేహ శబరీష్ వెల్లడి**

**హనుమకొండ అక్టోబర్ 30 (ప్రజాజ్యోతి)**

హనుమకొండ జిల్లాలో ఈ నెల 29న ఉదయం 8:30 నుండి 30వ తేదీ (గురువారం) 8:30 గంటల వరకు 229.6ఎంఎం వర్షపాతం నమోదయిందని జిల్లా కలెక్టర్ స్నేహ శబరీష్ తెలిపారు. జిల్లాలో కురిసిన వర్షపాతం, వరద ప్రభావం, తదితర వివరాలను జిల్లా కలెక్టర్ గురువారం వెల్లడించారు. హనుమకొండ జిల్లాలోని భీమదేవరపల్లి మండలంలో 390.6 ఎంఎం, వేలేరు 313.8 ఎంఎం, కాజీపేట 313.6 ఎంఎం, ధర్మసాగర్ 312.8 ఎం ఎం, హనుమకొండ 310.8ఎంఎం, ఎల్కతుర్తి 295.4 ఎంఎం, హసన్ పర్తి 252.4ఎంఎం, ఐనవోలు 208.4 ఎంఎం వర్షపాతం నమోదైనట్లు పేర్కొన్నారు. హనుమకొండ పట్టణంలో 15 కాలనీలు గోకుల్ నగర్, ఇందిరమ్మ కాలనీ, పోచమ్మ కుంట, హనుమకొండ చౌరస్తా, ఎన్జీవోస్ కాలనీ రోడ్, భగత్ సింగ్ కాలనీ, పోస్టల్ కాలనీ, జవహర్ కాలనీ, భీమారం మెయిన్ రోడ్, కాపు వాడ, వివేక్ నగర్, అమరావతి నగర్, సమ్మయ్య నగర్, ప్రగతి నగర్, తిరుమల్ నగర్ లు వరద నీటి ముంపునకు గురైనట్లు తెలిపారు. జిల్లా పరిధిలో 5 లో లెవెల్ కాజ్ వే లలో మూడింటి పై నుండి వరద నీరు ప్రవహిస్తుందన్నారు. ఇందులో నడికూడ మండలం కంఠాత్మకూర్, ఆత్మకూరు మండలం కటాక్ష పూర్ చెరువు లో లెవెల్ కాజ్ వే, ఎల్కతుర్తి మండలం గోపాల్ పూర్ నుండి జిలుగుల రోడ్డులో శివాలయం వద్ద ఉన్న కాజ్ వే పై నుండి వరద నీరు ప్రవహిస్తుందన్నారు. జిల్లాలో 920 చెరువులకు గాను 500 చెరువులు మత్తడి పోస్తున్నట్లు పేర్కొన్నారు. జిల్లాలోని ఐనవోలు మండలం కొండపర్తి చెరువు కట్ట, భీమదేవరపల్లి మండలం కొత్తపల్లి చెరువు కట్ట, ధర్మసాగర్ పెద్ద చెరువు ఉత్తర ప్రధాన కాలువ 9 చోట్ల దెబ్బతిన్నట్లు వెల్లడించారు. భీమదేవరపల్లి మండలం వంగర గ్రామ పరిధిలోని చెన్నబోయిన కుంట కు అప్రాన్ వేరింగ్ కోట్ దెబ్బతిన్నట్లు తెలిపారు. భారీ వర్షాల కారణంగా జిల్లాలో ఐనవోలు మండలం కొండపర్తి లో ఒకరు, భీమదేవరపల్లి మండలం కొత్తపల్లి గ్రామంలో ఒకరు మరణించారని పేర్కొన్నారు. భీమదేవరపల్లి మండలంలో రెండు గేదెలు, మూడు ఆవులు, వేలేరు మండలంలో ఎద్దు, ధర్మసాగర్ మండలంలో రెండు గేదెలు, ఆరు ఆవులు మృతి చెందాయని తెలిపారు. అలాగే జిల్లాలో 10 ఇండ్లు దెబ్బతిన్నాయని పేర్కొన్నారు. ముంపు ప్రభావం ఉన్న కాలనీల నుండి 896 మంది ని ఖాళీ చేయించి 12 పునరావాస కేంద్రాలకు తరలించినట్లు వెల్లడించారు. ఇందులో కాజీపేట ప్రగతి నగర్ లోని శ్రీ వెంకటేశ్వర బధిరుల పాఠశాలకు చెందిన 156మంది విద్యార్థులను మడికొండలోని రెసిడెన్షియల్ బాలికలు, బాలుర పాఠశాలల్లో చేర్పించినట్లు తెలిపారు . గుండ్ల సింగారంలో సాయిబాబా ఫంక్షన్ హాల్లో వందమంది, వనమాల కనపర్తి గ్రామపంచాయతీ కార్యాలయంలో ఐదుగురికి, ప్రగతి నగర్ లోని ఐడియల్ స్కూల్ లో 60 మంది , బంధం చెరువు దగ్గర ఉన్న భవిష్య నిధి కార్యాలయంలో 60 మంది, సి ఎస్ ఆర్ గార్డెన్ సమీపంలోని తెలంగాణ సోషల్ వెల్ఫేర్ రెసిడెన్షియల్ డిగ్రీ కళాశాల కు చెందిన 470 మంది విద్యార్థినిలను హసన్పర్తి లోని రెండు కేంద్రాలు, మడికొండలోని సోషల్ వెల్ఫేర్ కళాశాలలకు తరలించినట్లు తెలిపారు. అదేవిధంగా తిరుమల కాలనీకి చెందిన 17 మంది, టీఎన్జీవోస్ కాలనీకి చెందిన 18 మంది, కాపు వాడ కు సంబంధించిన పదిమందిని పునరావాస కేంద్రాలకు తరలించినట్లు చెప్పారు. జిల్లాలో ఆర్ అండ్ బి పరిధిలోని 12రోడ్లు, పంచాయతీరాజ్ కు సంబంధించి 21 రోడ్లు దెబ్బతిన్నట్లు తెలిపారు. జిల్లాలో వరి పంట 33348 ఎకరాలు, పత్తి 750 ఎకరాలు, మొక్కజొన్న 620 ఎకరాల్లో పంట నష్టం జరిగిందన్నారు. వరద సహాయక చర్యల్లో డీఆర్ఎఫ్ 27 మంది సభ్యులు, ఆరు బోట్లు, ఎస్డిఆర్ఎఫ్ 30 మంది సభ్యులు, ఒక బోటు, ములుగు నుండి ఎస్ డి ఆర్ ఎఫ్ 69మంది సభ్యులు, రెండు బోట్లు ఈ సహాయక చర్యల్లో పాల్గొంటున్నట్లు చెప్పారు. జిల్లాలో దాదాపు తొమ్మిది వేల మందికి ఆహార ప్యాకెట్లు, తాగునీటి సరఫరా బోట్లు, డ్రోన్స్ ద్వారా వరద ముంపు ప్రాంతాలు, పునరావాస కేంద్రాలలో పంపిణీ చేసినట్లు జిల్లా కలెక్టర్ స్నేహ శబరీష్ వివరించారు.